RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 270 పేజీలు : 8 వెల: రూ : 2 శనివారం, 17 - ఫిబ్రవరి 2024

## మేడారం జాతర వేళ కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్



వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడారం భక్తులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతర అయిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా కేంద్రం సమ్మక్క సారక్క మేడారం జాతర నిర్వహణకు 3 కోట్లు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున అబిడ్స్‌లో రామ్‌జీ గోండ్ మెమోరియల్ ట్రైబల్ ఫ్రీడమ్ ఫైటర్స్ మ్యూజియం ఏర్పాటుకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి జి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కూడా ఈ కార్యక్రమానికి హాజరు కాగా.. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా, పర్యాటక మంత్రిత్వ శాఖ ద్వారా రూ. సమ్మక్క సారక్క మేడారం జాతర నిర్వహణకు 3 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నిర్మల్ కేంద్రంగా బ్రిటిష్ దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు రామ్‌జీ గోండ్.. అని.. రాష్ట్ర రాజధానిలో రామ్ జీ గోండ్ పేరిట మ్యూజియం ఏర్పాటు చేయడం గిరిజనులకు గర్వకారణమన్నారు. తెలంగాణ ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన రామ్‌జీ గోండ్ పేరిట ఈరోజు గిరిజన స్మారక మ్యూజియానికి భూమిపూజ చేస్తున్నామన్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ 285వ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించడం మరియు సంరక్షించడం, గిరిజన వర్గాల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం పోరాడి గిరిజనులు పెద్ద సంఖ్యలో అమరులయ్యారన్నారు. వారి చరిత్ర నేటి తరానికి తెలియాలనే దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబర్ 15వ తేదీని జనజాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించడం ద్వారా గిరిజన సంప్రదాయాలను గౌరవించడంతోపాటు గిరిజనుల సేవలను గుర్తించింది%ౌా% నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలోని ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని భారత ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కూడా మంత్రి నొక్కి చెప్పారు. పార్లమెంటులో బిల్లు ఆమోదించామని.. గిరిజన దేవతలు.. సమ్మక్క సారక్కకు నివాళిగా విశ్వవిద్యాలయానికి సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అని పేరు పెట్టామన్నారు. ఈ గిరిజన యూనివర్సిటీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేసిందని, కేంద్ర ప్రభుత్వం మొదటి విడతగా మొత్తం రూ. 889 కోట్ల నిధులు మంజూరు చేసిందని మంత్రి వివరించారు.

### 3 రోజులపాటు చికెన్ షాపులు బంద్..

## కలెక్టర్ కీలక నిర్ణయం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం రేగింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూతో వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాతపడ్డాయి. దాంతో పశుసంవర్ధక శాఖ అధికారులు కోళ్లకు సంబంధించిన శాంపిల్స్‌ను భోపాల్‌లోని టెస్టింగ్ కేంద్రానికి పంపించారు. నెల్లూరులోని చాటగుట్ల, గుమ్మళ్లదిబ్బలో బర్డ్ ఫ్లూ కారణంగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయి. బర్డ్ ఫ్లూతోనే కోళ్లు చనిపోతున్నాయని జిల్లా యంత్రాంగం నిర్ధారణకు వచ్చింది. ఈ నేపథ్యంలో కోళ్లు మృతిచెందిన ప్రాంతానికి పది కిలోమీటర్ల పరిధిలో మూడు రోజుల పాటు చికెన్ షాపులు మూసివేయాలని, కిలోమీటర్ పరిధిలో ఉన్న చికెన్ షాపులు మూడు నెలల పాటు మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. చనిపోయిన కోళ్లను భూమిలో పాతిపెట్టాలని సూచనలు చేశారు. అలాగే బర్డ్ ఫ్లూపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

## రైతులపైకి శబ్ధ ఫిరంగులు.



సాధారణంగా ప్రజాందోళనలను నియంత్రించేందుకు పోలీసులు లాఠీ చార్జ్ చేస్తుంటారు. ఆందోళనలు మరింత చేయి దాటితే ఫైరింగ్ చేస్తారు. అంతకు ముందు రబ్బర్ బుల్లెట్లు వాడతారు. ఇక లాఠీ చార్జీకి ముందు కూడా పోలీసులు వాటర్ కెనాన్లు ఉపయోగిస్తారు. అంటే నీటి ఫిరంగ్‌లతో ఆందోళనకారులను చెదరగొడతారు. కానీ ఈ సారి రైతు ఆందోళనలను రాజధాని ఢిల్లీ వరకు రాకుండా నియంత్రించడానికి, రైతులను చెదర గొట్టడానికి పోలీసులు ఓ ఆధునిక పద్ధతిని ఉపయోగిస్తున్నారు. దాని పేరే సౌండ్ కెనాన్. మీరిప్పటి వరకు దీని పేరు వినక పోయి ఉండవచ్చు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) హామీ చట్టం, రుణమాఫీ సహా 12 డిమాండ్‌లతో మరోసారి%ౌా% ఢిల్లీకి పాదయాత్ర చేయాలనుకుంటున్న రైతులు హర్యానా సరిహద్దులో నిలబడి ఉన్నారు. శంభు, దాతాసింగ్ వాలా-ఖానౌరీ సరిహద్దుల్లో రైతులు నిరసనలు చేస్తున్నారు. పోలీసులు రైతులను బారికేడ్లతో అడ్డుకున్నారు. అయినా ఢిల్లీకి పాదయాత్ర చేసేందుకు యత్నిస్తున్న రైతులు బారికేడ్‌ను కూడా విరగ్గొట్టేందుకు ప్రయత్నించారు. ఆందోళన చేస్తున్న రైతులను ఢిల్లీకి రాకుండా అడ్డుకునేందుకు ఢిల్లీ పోలీసులు కూడా విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ పోలీసులు కూడా తన వ్యూహంలో కొత్త టెక్నాలజీలను ఉపయోగించారు. ఇది ఢిల్లీకి చేరుకున్నప్పుడు గుంపును చెదరగొట్టడానికి లాంగ్-రేంజ్ అకౌస్టిక్ డివైస్ (%ూ=ూాణ%) అంటే సౌండ్ కెనాన్ (ఫిరంగి)ని మోహరించింది.

## కాంగ్రెస్ హయాంలో రైతులకు బ్యాంకుల మొండిచేయి : మోదీ



కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు చట్టబద్ధత సహా పలు డిమాండ్లపై రైతులు తమ ఆందోళనను ఉధృతం చేస్తుండగా రైతులపై ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు లాభం చేకూర్చే పథకాలపై కసరత్తు సాగిస్తోందని అన్నారు. హరియాణలోని రెవారిలో ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో అంతకుముందు పదేండ్ల యూపీఏ హయాంలో రైతులకు చేసిందేమీ లేదని మోదీ దుయ్యబట్టారు. గతంలో రైతులకు రుణాలిచ్చేవారు కాదని, అలాంటిది కేంద్రం రైతులకు బ్యాంకు లోన్లు అందేలా గ్యారంటీ కల్పించిందని అన్నారు. రైతులకు తాము మోదీ గ్యారంటీ కల్పించామని, బ్యాంకులు అన్నదాతలకు గతంలో రుణాలిచ్చేవి కాదని, కానీ తాము రైతులకు గ్యారంటీ ఇచ్చామని మోదీ వివరించారు.

## ఎస్‌బీఐ క్లర్కు పోస్టుల ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల.




వాస్తవ తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 16: జూనియర్ అసోసియేట్ (క్లర్క్) ఉద్యోగాల ప్రాథమిక పరీక్ష (ప్రిలిమ్స్) ఫలితాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ ) శుక్రవారం (ఫిబ్రవరి 16న) విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి అధికారిక వెబ్‌సైట్ లో ఫలితాలను చూసుకోవచ్చు. ఈ పరీక్షను ఈ ఏడాది జనవరి 5, 6, 11, 12 తేదీల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా మొత్తం 8773 క్లర్క్ పోస్టుల భర్తీకి ఎస్బీఐ నియామక ప్రక్రియ చేపడుతోంది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ సర్కిల్లో 525 పోస్టులు, అమరావతి సర్కిల్లో 50 పోస్టులు ఉన్నాయి. ప్రిలిమ్స్ పరీక్షకు దేశ వ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఫిబ్రవరి 25, మార్చి 4 తేదీల్లో ప్రధాన పరీక్ష (మెయిన్స్) నిర్వహించనున్నట్లు ఎస్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీల్లో 793 లెక్చరర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను గురుకుల నియామక బోర్డు గురువారం (ఫిబ్రవరి 15) ప్రకటించింది. మొత్తం 22 సబ్జెక్టులకు ఆ పరీక్షను నిర్వహించింది. రాత పరీక్షల్లో ప్రతిభ చూపిన అభ్యర్థులను సబ్జెక్టుల వారీగా 1:2 నిష్పత్తిలో ఎంపిక చేసి, జాబితాలను వెల్లడించింది. అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలనతో పాటు డెమో తరగతుల నిర్వహణకు కూడా బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. ఫిబ్రవరి 19, 20 తేదీల్లో ఈ ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు తెలిసింది. ఇక జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలు కూడా ఒకట్రెండు రోజుల్లో ప్రకటించే అవకాశాలున్నట్లు బోర్డు వర్గాలు తెలిపాయి. వీరికి డెమో తరగతులు ఫిబ్రవరి 22 నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంతో బోర్డు ఉందని సమాచారం.

## జెన్‌కో ఏఈ, కెమిస్ట్ రాత పరీక్ష కొత్త తేదీ వెల్లడి.



Telangana State Power Generation Corporation Limited

The TSGENCO 2023 examination scheduled on 17-12-2023 is postponed.

Recruitment for the Post of Asst. Engineer and Chemist

Information
- Notification and Syllabus - Assistant Engineer
- Addendum to Notification 01 - Asst. Engineer
- Notification and Syllabus - Chemist
- Addendum to Notification 02 - Chemist

Application
- View / Print Submitted Online Application Form

Help Desk
- Contact Us

Important Dates
- Commencement of ONLINE Applications: 07.10.2023, 11:00 AM onwards
- Last Date & Time for payment of Fee ONLINE: 10.11.2023 upto 13.00 Hours
- Last Date & Time for submission of ONLINE Applications: 10.11.2023 upto 23.59 Hours
- Date of Examination: The TSGENCO 2023 examination scheduled on 17-12-2023 is postponed. The next date of examination will be intimated later.
- Dates for Edit Option: 14.11.2023 10.00 Hours 15.11.2023 17.00 Hours
Note: Edit option is not allowed for the following fields:

TS GENCO Exam Date 2024

హైదరాబాద్, ఫిబ్రవరి 16: తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(జెన్‌కో)లో అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ), కెమిస్ట్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన రాత పరీక్ష తేదీలు విడుదలయ్యాయి. మార్చి 31వ తేదీన ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరగనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. మూడు షిఫ్టుల్లో పరీక్ష జరుగుతుంది. మొదటి షిఫ్ట్ ఉదయం 9.00 గంటల నుంచి 10.40 (మెకానికల్/ కెమిస్ట్) వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 1 గంట నుంచి 2.40 గంటల వరకు (ఎలక్ట్రికల్), మూడో షిఫ్ట్ సాయంత్రం 5 గంటల నుంచి 6.40 గంటల వరకు (సివిల్/ ఎలక్ట్రానిక్స్) జరుగుతుంది. కాగా ఈ నోటిఫికేషన్ కింద తెలంగాణ రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలో మొత్తం 339 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు, 60 కెమిస్ట్ పోస్టులను ప్రత్యక్ష, రెగ్యులర్ నియామకాల పద్ధతిలో భర్తీకి సంస్థ యాజమాన్యం ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న పాత విద్యుత్ కేంద్రాలతోపాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్వహణకు అవసరమైన పోస్టులను భర్తీ చేస్తున్నట్లు సంస్థ తెలిపింది.

## కుల గణన తీర్మానానికి శాసనసభ ఆమోదం



రాష్ట్రం కుల గణన కోసం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో తీర్మానం ప్రవేశపెట్టగా.. ఆ తర్వాత సభ్యులందరూ చర్చించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కులగణనపై తీర్మానం కాకుండా చట్టం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణనకు చట్టం చేయాలని సూచించారు. . కులగణన తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎంబీసీలను మొదటి గుర్తించినదే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని, బీసీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీహార్‌లో ఇప్పటికే కులగణన చేస్తే న్యాయపరమైన చిక్కులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖను పెట్టాలని డిమాండ్ చేసిన నేత కేసీఆర్ అన్నారు. అసెంబ్లీలో కులగణనపై పెట్టిన తీర్మానానికి స్వాగతిస్తున్నామని తెలిపారు. చట్టబద్ధత లేకపోతే కులగణన సఫలం కాదన్న కేటీఆర్.. బలహీన వర్గాలకు న్యాయం జరగాలని అందరికీ ఉందన్నారు. బీసీల డిక్లరేషన్‌లో ఉన్న అన్ని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధత ఉంటేనే చెల్లుబాటు అవుతుందని.. అప్పుడే కులగణన సఫలం అవుతుందన్నారు. శాసనసభను మరో రెండు రోజులు పొడిగించి.. కులగణనపై బిల్లులు తేవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కులగణనతో పాటు సామాజిక, ఆర్థిక, విద్య అవకాశాల కోసం కుటుంబ సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శాస్త్రీయంగా ప్రణాళిక రూపొందించే క్రమంలో సర్వే ఉంటుందని తెలిపారు. సలహాలు, సూచనలు తీసుకోవడానికి తమకు ఎలాంటి భేషజాలు లేవని తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో పోలీస్ జాబ్ సాధించిన కవలలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో (ట్రాఫిక్) భాగంలో ఎస్సైగా విధులు నిర్వహించే వెంకటేష్ కుమారులు అయినా రామ్ లక్ష్మణ్ (కవలలు) ప్రభుత్వం నిర్ణయించిన పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షల్లో ఎంపికయ్యారు. పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించడంతో రామ్ లక్ష్మణ్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు శ్రమకు తగిన ఫలితం వచ్చిందన్నారు అన్నదమ్ములు ఒక జాబు సంపాదించడం అనేది చాలా అదురుగా ఉంటాయి ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో రామ్ లక్ష్మణ్ ఇద్దరు కవలలు కానిస్టేబుల్ గా ఎన్నిక కావడం గమనార్హం.



# సొంత నిధులతో స్కూల్ కి సరస్వతి విగ్రహం ఏర్పాటు

**- మిద్దింటి పుష్ప నవీన్**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని ఘనపూర్ గ్రామ పాఠశాలలో స్కూల్ ఆవరణలో నాయకులు మిద్దింటి నవీన్ తన సొంత నిధులతో విద్య దేవత సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి శుక్రవారం రోజున పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహాన్ని ఆవిష్కరించారు , తాను చదువుకున్న స్కూల్ కి గుర్తు%శీ%డే విదంగా చేయాలని సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు, విగ్రహాన్ని ఎర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు, ఇకముందు స్కూలు, గ్రామ అభివృద్ధిలో తమ వంతు కృషి ఎల్లవేళలా వుంటుందని తెలిపారు, స్కూల్లో సరస్వతి విగ్రహా%శీ% ఏర్పాటు కు స్కూల్ ఉపాధ్యాయులు ఎంతో గాను సహకరించారని వారిని కృతజ్ఞతలు తెలిపారు , అనంతరం విగ్రహం ఆవిష్కరించినందుకు నవీన్ ను గ్రామ పెద్దలు , ఉపాధ్యాయులు యువకులు వారితోపాటు



, గ్రామ ప్రజలు అభినందించారు , ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిద్దింటి పుష్ప, మాజీ ఉప సర్పంచ్ ఆకుల రవి, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు , యువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ సమస్యల పై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



-చెరువులను అభివృద్ధి పరచాలి

**-నాచారం హెచ్ఎంటి చెరువు ఎస్ టి పి ని ప్రారంభించాలి**
**-100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి**

ఉప్పల్, ఫిబ్రవరి 16 ( వాస్తవ తెలంగాణ ): శాసనసభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని సమస్యలను శుక్రవారం శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. ఉప్పల్, రామంతపూర్, నాచారం చెరువులలో గుర్రపు డెక్క విపరీతంగా పెరగడం వల్ల దోమలు విజృంభిస్తూ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని, గుర్రపు డెక్క తొలగించి చెరువులను అభివృద్ధి చేయాలని కోరారు. సిఎం సహాయనిధి చెక్కులు త్వరితగతిన ప్రజలకు అందేలా చూడాలని,అలాగే హెచ్ఎంటి పెద్ద చెరువు పై గత ప్రభుత్వం రూ.32 కోట్లతో నిర్మించిన ఎస్ టి పి ని ప్రారంభించాలని కోరడం జరిగింది.ఉప్పల్ కు మంజూరైన వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు.

# ఉప్పల్ ఎమ్మార్వో గా టి. వాణి రెడ్డి



ఉప్పల్, ఫిబ్రవరి 16 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ మండలం తాసిల్దారుగా టి. వాణి రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎమ్మార్వో గా పనిచేస్తున్న వెంకట నరసింహారెడ్డి మూడు చింతలపల్లికి బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న టి. వాణిరెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వాణి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు శాయశక్తులకు చేసా-నన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సర్టిఫికెట్ల జారీ విషయంలో తక్షణమే చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు ఎమ్మార్వో కార్యాలయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సహాయం అధికారులు అందించేలా చూస్తామన్నారు. ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వాణి రెడ్డి సూచించారు. కళ్యాణ్ లక్ష్మి ,షాదీ ముబారక్ కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ఏమైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలన్నారు.

# క్రీడాకారుడికి సహాయం అందించిన ఫైర్ అండ్ డిజస్టర్ డిజిపి పివి. సునీల్ కుమార్

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం ఉన్న విద్యార్థులను, ప్రోత్సహించటం, ఎయిమ్ ,వ్యవస్తాపక అధ్యక్షులు,రాష్ట్ర ఫైర్ %డ%డిజస్టర్ డీజీపీ సునీల్ కుమార్ లక్ష్యం అని ఏయిమ్ జిల్లా కన్వీనర్ వాసు ఆనంద్, మండల నాయకులు, రాజేంద్ర కుమార్, అన్నారు.చింతలపూడి మండలం సుప్రీంపేటకు చెందిన తగరం.మధు స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ బెంగళూ-రుకు సెలెక్ట్ అయినా ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో ఏయిమ్ రాష్ట్ర నాయకులు ఎన్ ఎస్ రాజేంద్ర దృష్టికి తీసుకురాగ వెంటనే పీవీ సునీల్ కుమార్ ని సహాయం అడగగా ఆయన వెంటనే స్పందించి, అవసరం అయ్యే ఖర్చులు మొత్తం పెట్టుకుంటామని భరోసా ఇచ్చారు.ముందుగా 20,000 వేలు రూపాయలు అందజేసేరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం, ఏయిమ్ ఆధ్వర్యంలో కోచింగ్ ఇచ్చారని తెలిపారు. ప్రతి సంవత్సరం, చింతలపూడి నియోజకవర్గంలో ఎస్సై కానిస్టేబుల్, కు ఉద్యోగ అవకాశాలకు ఉచిత కోచింగ్ ఇస్తున్నారని, ఉత్తమ



ఫ్యాకల్టీలతో కోచింగ్ ఇస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామీణ, క్రీడాకారులను, ప్రోత్సహిస్తున్నారని, అన్నారు. అందుకు చింతలపూడి నియోజకవర్గంలో, క్రీడా పోటీలు నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏయిమ్ నాయకులు గొంది.రాజు, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి





మౌలాలి, ఫిబ్రవరి 16 ( వాస్తవ తెలంగాణ ): హౌసింగ్ బోర్డ్ అమీర్పేట్ డివిజన్లోని మంగాపురం లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారి కల్యాణోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ ,సీత రామ్ రెడ్డి ,పోలేపక అంజయ్య ,గుర్రాల సంతోష్ రెడ్డి ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,ఉదయ్ కిరణ్ కుమార్, భూపాల్ రెడ్డి, సురేష్ గౌడ్, సుబ్బు ,సంజీవరెడ్డి, సాంబయ్య, జయరాజు, శ్రీకాంత్ జయ రావు, సునీల్, స్వర్ణలత, జోతి ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నేత జల్లి మోహన్ జన్మదిన వేడుకలు





**-ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

చిలుకానగర్, ఫిబ్రవరి 16 ( వాస్తవ తెలంగాణ ):చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జల్లి మోహన్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజమాలతో ఘనంగా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జల్లి మోహన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, నేర్ధం భాస్కర్ గౌడ్, పల్లె నర్సింగ్ రావు, ఈ రెల్లి రవీందర్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, కోల రవికుమార్ గౌడ్, యాదగిరి, సదానంద చారి, ఆకిటి బాల్ రెడ్డి, రమేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు రాజ్యలక్ష్మి, పల్లె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి: కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ





**-కొత్త ప్రతిపాదనలు వెంటనే తయారు చేయండి : కార్పొరేటర్ బన్నాల**

చిలుకా నగర్ ఫిబ్రవరి 16 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ):ఉప్పల్ వాటర్ వర్క్స్ , సివరేజ్ బోర్డ్ విభాగం అధికారులతో చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత శుక్రవారం పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ కార్యాలయంలో డీజీమ్ రాజనీకాంత్, ఏజీఎం సత్యనారాయణ లతో డివిజన్లోని పలు పెండింగ్ పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్, ఏజీఎం సత్యనారాయణ లతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రారంభించిన పనులను, పెండింగ్ పనుల వివరాలు తెలుసుకుని, ఎన్నికల కోడ్ వల్ల ఆగిన పనులను వెంటనే కాంట్రాక్టర్లతో త్వరితగతిన ప్రారంభించాలని కోరడం జరిగింది ఓ ఆర్ ఆర్ పేస్- 2 ద్వారా నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేసిన వీధులలో వెనువెంటనే జంక్షన్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా చిల్కానగర్ , బీరప్ప గడ్డ ప్రాంతంలో త్వరత గతిన జంక్షన్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సప్లై లో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా బీరప్ప గడ్డ లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ కొరకు, ధర్మపురి కాలనీలో, సాయిరాం నగర్ కాలనీలో, నార్త్ కళ్యాణ పురి, చిల్కానగర్ లోని హనుమాన్ టెంపుల్ నుండి మర్ల మైసమ్మ టెంపుల్ వరకు శివాలయం నుండి బొడ్రాయి వరకు, తదితర ప్రాంతాల్లో కొత్త ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా కోరడం జరిగింది.పనులు జరిగే సమయంలో అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,పనులను పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో వాటర్ వర్క్స్ , సివరేజ్ బోర్డ్ అధికారులు రజినీకాంత్ ఏజీఎం సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల రెడ్డి,బింగి శ్రీనివాస్ ,బాణాల నారాయణరెడ్డి, అశోక్ చారి, శ్యామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంధు సమ్మె సందర్భంగా గోదావరిఖని లోనీ లేబర్ కోర్టు పైలాన్ చౌరస్తా వద్ద ఐ ఎఫ్ టీ యు రాస్తారోకో

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: కార్మిక రైతు సంఘాల పిలుపుమేరకు ఈరోజు దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద పైలాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.అనంతరం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ రోజు పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేసిన కార్మిక రైతు గ్రామీణ ప్రజలకు విప్లవ




జై జైలు తెలియజేశారు ఇప్పటికైనా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిచి చూడాలని రైతు వ్యతిరేక చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని, రైతులకు మద్దతు ధర కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని కనీస పెన్షన్ 10.000/- రూ.లు పెంచాలని ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి. ఈ స్కీమును పట్టణాలకు వర్తింపచేయాలని పని దినాలు పెంచి రోజు కూలి 600/- ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం ప్రైవేట్ పరం చేయడం ఆపాలని, 2021 లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.లిఈ రాస్తారోకో కార్యక్రమంలో %×ఖీఖ% జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, నాయకులు ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఐ సాంబయ్య, ఈ చంద్రయ్య,లడ్డు, పయ్యావుల శ్రీకాంత్,సోన్నాయిల శివకుమార్, రూపేష్, మర్రి శ్రావణ్, కాసిపేట ధర్మేందర్, బైరీ రాకేష్, ఆకుల రమేష్, జనగాం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో ఏపీ జెఎసి పిలుపుమేరకు రెండవ రోజుభోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో తాలూకా ఉద్యోగ జేఏసీ నాయకుల నిరసన.

ఆలూరు ఫిబ్రవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో తాలూకా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలూరు తాలూకా జేఏసీ చైర్మన్ మోహన్ మాట్లాడుతూ ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షన్ దారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మరియు పెండింగ్ లో ఉన్న ఆర్థికపరమైన బకాయిలు డి ఎ, జిపిఎఫ్ లోన్లు, ఏపీ జి ఎల్ ఐ లోన్లు, సరెండర్ లీవులు, పెన్షనర్ల అడిషనల్ క్వాన్ టామ్ పెన్షన్, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసీ సమస్యలను పరిష్కరించకపోతే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఉద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వారి సమస్యలను పరిష్కరించి సక్రమంగా విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వమే ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓ కార్యదర్శి బాలకృష్ణ, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పి ఖాసీం, ఎస్ టి యు రాష్ట్ర నాయకులు బి నాగరాజు, ఎన్ జి ఓ



ఆర్థిక కార్యదర్శి జి శేఖర్, మరియు ఉలుగప్ప, ఆనందు, కవిరాజు, అయ్యన్న రమేష్ , అమరేశ్వర్ రెడ్డి, బ్రహ్మానందం, గుండాల నాయక్ , రామకృష్ణ, సోమశేఖర్, కిరణ్, నాగరత్నమ్మ, శంకర్, రవి కుమార్ , ఆనందు,తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యం

**తపాలా శాఖ సూపరింటెండెంట్ ఎస్ఎస్ వీఏకే. కుమార్ వెల్లడి**

**ఫోటో రైటప్ : 16జీడీఆర్3 – బాధితులకు రూ. పది లక్షల బీమా చెక్కును అందిస్తున్న దృశ్యం**




గూడూరు, వాస్తవ తెలంగాణ : తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యంను తపాలా శాఖ అందిస్తోందని ఆ శాఖ సూపరింటెండెంట్ ఎస్ఎస్ వీఏకే. కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఆయన ప్రధాన పోస్టల్ కార్యాలయంలో తపాలా శాఖలో జీఏజీ ప్రమాద పాలసీ చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రమాద బీమా పరిహారం 10 లక్షల చెక్కును ఆయన బాధితురాలికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక ప్రీమియం రూ. 555 తో పది లక్షల ప్రమాద భీమా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ బీమా తో ప్రమాదం వలన మృతి చెందినా, అంగవైకల్యం సంభవించినా రూ. 10 లక్షలు, హాస్పిటల్ ఖర్చులు లక్ష, ఒకసారి హెల్త్ చెకప్, టెలి కన్సల్టేషన్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. జీఏజీ పాలసీలు మార్కెట్ లో అతి తక్కువ మొత్తానికి లభిస్తున్న లాభాదాయక పాలసీలు అన్నారు. ఈ పాలసీ చేసుకొని రోడ్ ఆక్సిడెంట్, పిడుగుపాటు, కరెంటు షాక్, పాముకాటు వంటి ప్రమాదాలకు భీమా పొందవచ్చన్నారు. ఈ పాలసీలు ప్రతి పోస్ట్ ఆఫీస్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్దిదారులు ఈ పాలసీ గురించి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తపాలా శాఖకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ సిబ్బంది, ఏఎస్పీ బీ. మణికంఠన్, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ శరత్ కుమార్, మేనేజర్ వేణు, అసిస్టెంట్ మేనేజర్ గురుభావన్ తదితరులు పాల్గొన్నారు

# ఆలూరులో ప్రశాంతంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

ఆలూరు ఫిబ్రవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ రంగమ్మ అధ్యక్షతన ఎంపీడీవో నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరై తమ తమ పరిధిలోని గ్రామాలలో ఉన్న సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా సర్పంచులు ఎంపీటీసీలు వారి వారి గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్యపై చర్చ సాగింది వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటుంది కావున ప్రతి ఒక్క గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత తాగునీటి సరఫరా అధికారులపై ఉంటుందని అధ్యక్షులు వారు తెలియజేశారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తాగునీటి సమస్యపై ఎలాంటి ప్రభావం చూపదు కావున ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాగునీరు పోయి దృష్టి సారించండి ఎక్కడైనా చిన్న చిన్న పనులు చేసుకునేది ఉంటే వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి ఆ పనులు ప్రారంభించాలని ఎంపీడీవో నరేంద్ర కుమార్ తెలియజేశారు.సమావేశం అనంతరం ఎంపీడీవో నరేంద్ర కుమార్ ను ఎంపీటీసీలు ఎంపీపీ సర్పంచులు ఇతర నాయకులు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ





పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీమతి కోట్ల సుజాతమ్మ కే ఆలూరు టిడిపి టికెట్ ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు సమావేశం.

ఆలూరు ఫిబ్రవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా శ్రీమతి కోట్ల సుజాతమ్మ ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తన సొంత పనులను వదులుకొని పార్టీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఆ విధంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసిన కోట్ల సుజాతమ్మకు ఆలూరు టిడిపి టికెట్ ఇవ్వకపోతే గత 25 సంవత్సరాలుగా ఆలూరు లో తెలుగుదేశం పార్టీకి ఏ గతి పట్టిందో రాబోవు దినాలలో కూడా అదే గతి పడుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలో అభ్యర్థి దూసుకుపోతుంటే తెలుగుదేశం పార్టీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్నట్టుగా ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించకపోవడం ఆ పార్టీ ఓటమికి ఒక కారణం అవుతుందని కూడా వారన్నారు. కావున తక్షణమే టిడిపి అభ్యర్థిగా కోట్ల సుజాతమ్మ నుప్రకటించి పార్టీ గెలుపు కోసం కృషి చేసే విధంగా అధిష్టానం చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఆలూరులో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటే ఒక్క కోట్ల సుజాతమ్మ తోనే సాధ్యమవుతుంది లేదంటే ఇక్కడ పార్టీ భూస్థాపితం అవుతుందని కూడా వారి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున తక్షణమే పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని కూడా వారన్నారు. శ్రీమతి కోట్ల సుజాతమ్మ నాలుగున్నర సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి ఊడిగం చేసింది అలాంటి వారిని పక్కన పెట్టి ఊరికే వచ్చిన వారికి టికెట్ ఇస్తామని అధిష్టానం అనడం ఎంతవరకు సమంజసం అని పార్టీ నాయకుల అభిప్రాయపడ్డారు. కొత్త వ్యక్తిని పార్టీ అధిష్టానం



నిర్ణయిస్తే వారి దగ్గర మేము ఏ విధంగా పని చేయాలి పరిచయం లేని వ్యక్తి మాకు ఏం పని చేసి పెడతాడు అని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఆలూరులో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటే కోట్ల సుజాతమ్మకి టికెట్ ఇవ్వాల్సిందే లేదంటే మేమంతా మా దారిన మేము పోవాల్సి వస్తుంది ఈ విధానాన్ని అధిష్టానం గమనించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాస్కర్ నాయుడు,నాగరాజు, నరసప్ప, ఈరన్న, పట్టణ అధ్యక్షులు శేఖర్, సర్పంచులు యల్లప్ప, ఎంపీటీసీ చిన్న యాదవ్ ,రాముడు, గుండన్న, రామాంజనేయులు, ఐక్రాంత్, జలంధర్, మహేష్, మరియు అనేకమంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలూరులోరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంని కలిసి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని అడిగిన బుడగ జంగాల కులస్తులు.

ఆలూరు ఫిబ్రవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్:ఆలూరు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ను కలిసిన బుడగ జంగాల కులస్తులు.దేవనకొండ మండలానికి చెందిన బుడగ జంగాలకు కులధృవీకరణ పత్రాలు లేవంటూ మరియు ఇళ్ల స్థలాలు లేక ఎన్నో ఏళ్లగా రోడ్ల పక్కన డేరాలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని కొండలు గుట్టలలో డేరాలు వేసుకొని ఉండడం వల్ల రాత్రిపూట పాము కాటుకు గురై ఇద్దరు చిన్నారులు ప్రాణాలు విడిచారని వారు మంత్రి జయరాంకు తెలిపారు. ఎలాగైనా మమ్మల్ని ఆదుకోవాలంటూ ఆలూరు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యదర్శి మునిస్వామి ఆధ్వర్యంలో ఏపీ కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం కు వినతి పత్రం అందజేశారు.వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం మంత్రి జయరాం దేవనకొండ మండలంలో వారికి ప్రభుత్వం పథకాలు ద్వారా బుడగ జంగాల వారికి ప్రభుత్వ భూమి ఉన్నచోట ఒక్కో కుటుంబానికి మూడు సెంట్లు స్థలం ఇవ్వాలంటూ అధికారులను ఆదేశించారు.అంతేకాదు బుడగ బుడగ జంగాల



కులస్తులు కుల ధ్రువీకరణ పత్రం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి ఎలాగైనా న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి గుమ్మనూరు జయరాం వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండలానికి చెందిన బుడగ జంగాల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతలపూడిలో పారిశ్రామిక సమ్మె సక్సెస్

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మరియు కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా చింతలపూడి పట్టణంలో పారిశ్రామిక సమ్మె లో భాగంగా బైపాస్ రోడ్డు వద్ద నుంచి పాత బస్టాండ్ బోసు బొమ్మ సెంటర్ మీదుగా ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ఏఐటియుసి సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలైన ముఠా కార్మికులు మున్సిపల్ కార్మికులు అంగన్వాడీ ఆశ ఏపీ రైతు సంఘం కార్యకర్తలు వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది అనంతరం ఫైర్ స్టేషన్ వద్ద జరిగిన రాస్తారోకో కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు నత్త. వెంకటేశ్వరరావు,ఏ ఐ టి యు సి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లారి. సోమశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి. సత్యనారాయణ, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత.కృష్ణ లు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు పరుస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి మతోన్మాద ప్రభుత్వం వాటిని అమలు పరచడంలో విఫలం చెందిందని అదేవిధంగా మూడు రైతాంగ నల్ల చట్టాలను తీసుకువస్తే వాటికి వ్యతిరేకంగా సంవత్సరం పాటు 500 రైతు సంఘాలు పోరాటం చేయగా వాటిని రద్దు పరుస్తానని హామీ ఇచ్చిన మోడీ వాటిని మరలా అమ్మలపరచడానికి ప్రయత్నం చేస్తున్నాడని దీనిని నిరసిస్తూ రైతు సంఘాలు చలో ఢిల్లీకి పిలుపునిస్తే పంజాబ్ హర్యానా బార్డర్లలో రైతులు ఢిల్లీకి రాకుండా సిమెంట్ గోడలు భారీ గేట్లు రోడ్లపై మేకులు కొడుతున్నారని వాటిని లెక్కచేయకుండా




రైతాంగమంతా ఢిల్లీకి వస్తుంటే భాషా వాయు ప్రయోగాలు డియర్ గ్రాస్ ప్రయోగా లు చేస్తున్నాయని ఒకపక్క చర్చలు అంటూ మరోపక్క లాఠీ చార్జీలు చేస్తున్నారని వెంటనే ఎం ఎస్ పి ని అమలు చేయాలని రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఈ సందర్భంగా వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సార్వత్రిక సమ్మెకు సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల. గురవయ్య సంఘీభావం తెలిపారు . ఈ ప్రదర్శనలో ముఠా కార్మికులు వీరబాబు, నాగు, శ్రీను, వెంకటేశ్వరరావు మున్సిపల్ కార్మికులు వెలగాడి.అనురాధ, వెలగాడి.పద్మ ,వడిత్య. బాలు కిరణ్, శ్రీరామ్.వెంకటయ్య, శ్రీరామ్. కోటయ్య,విజయరాజు సిఐటియు మండల కార్యదర్శి బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.సత్యనారాయణ, ముల్లగిరి.అలెగ్జాండర్ అంగన్వాడి వర్కర్స్ జి. అంజమ్మ, మంగ, బి. సరోజినీ ,మాణిక్యం, జి. సరళ ఆశా వర్కర్స్ బి .సరళ ,సుభద్ర సిపిఐ మండల కమిటీ సభ్యులు ఎస్ కె. మస్తాన్ ,ముల్లగిరి.నాగేశ్వరరావు ఏపీ రైతు సంఘం నాయకులు టి. ప్రసాద్ ,టి. మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నల్ల చట్టాలు, నాలుగులేబర్ కోడ్ లు రద్దు చేసేంత వరకూ పోరాటం

**వామపక్ష నాయకుల హెచ్చరిక**

**రైతుల పట్ల కేంద్రం తీరు దారుణం**

**ఫోటో రైటప్ : 16జీడీఆర్1 – మాట్లాడుతున్న వ్య.కా.స. జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్**

**నిరసన తెలుపుతున్న సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘం, వ్య.కా.స నాయకులు**



గూడూరు , వాస్తవ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మూడు నల్ల చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేంత వరకూ పోరాటం ఆగదని వామపక్ష నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం గూడూరులో కార్మిక, కర్షక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె సక్సెస్ అయింది. టవర్ క్లాక్ సెంటర్లో సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ సీఐటీయూ, రైతు సంఘం, వ్య.కా.స నాయకుల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను 16 నెలల సుదీర్ఘ పోరాటం ఫలితంగా రద్దు చేస్తామని ప్రకటించిందన్నారు. అయితే కేవలం ఉత్తర ప్రదేశ్, పంజాబ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మోదీ రైతులకు క్షమాపణ చెప్పి ఉద్యమాన్ని నిలిపివేశారన్నారు. అయితే ఇచ్చిన హామీని మాత్రం ప్రధాని విస్మరించారన్నారు. దీంతో మళ్లీ శాంతియుత పోరాటానికి సిద్ధమైన రైతులకు అడుగడుగునా అడ్డుపడుతూ మోదీ తన రాక్షసత్వాన్ని బహిర్గతం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతన్నను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే భారీ ఓటమిని మూటకట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సీవీఆర్. కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్, పామంజి మణి, సురేష్, బీవీ. రమణయ్య, అడపాల ప్రసాద్, గుర్రం రమణయ్య, బుడతాటి చంద్రయ్య, రైతు సంఘం నాయకులు సీవీఆర్. కుమార్, గుండాల రమేష్, సీతా భాస్కర్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, యాకోబు, బీకేఎంయూ నాయకులు శ్రీనివాసమూర్తి, సివిల్ సప్లయ్ యూనియన్ నాయకులు బీ. సుబ్రహ్మణ్యం, కోటి, ఆర్టీసీ, పోస్టల్ యూనియన్, ఆటో యూనియన్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆద్వర్యంలో సదాశివపేటలో బారీ ర్యాలీ సమ్మె

**దేశవ్యాప్తంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.**

**దేశ సంపదను పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం**

**నేడు సదాశివపేటలో సమ్మె సక్సెస్ బారీ ట్రాఫిక్ జామ్**

**అంబేద్కర్ విగ్రహం నుండి భారీ ర్యాలీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**

సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానాలు విడనాడాలని దేశ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు కార్యక్రమంలో భాగంగా నేడు సదాశివపేటలో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా సుభాష్ రోడ్ గాంధీచౌక్, శాస్త్రి రోడ్డు మీద బస్టాండ్ దగ్గర వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సమ్మె సందర్భంగా సదాశివపేటలో కొన్ని పరిశ్రమలు స్వచ్ఛందంగా బంధు నిర్వహించడం జరిగింది. అంగన్వాడి, ఆశ గ్రామపంచాయతీ మున్సిపల్ వివోఏలు ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ ఆటో డ్రైవర్స్ సమ్మెలో నిర్వహించి ర్యాలీలో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా కార్మిక రైతు కూలీల సమస్యలు పరిష్కరించడం లేదు అనేక సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారుచేస్తుంది. దేశ సంపద సృష్టించే కార్మిక వర్గం రైతాంగం వారి గురించి ఆలోచన చేయడం లేదు దేశ సంపదను కొద్దిమంది పెట్టుబడుదారులకు దారాదత్తం చేస్తుందన్నారు ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో 19.50 లక్షల




కోట్లు రూపాయలు పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చిందన్నారు . ప్రపంచంలోని 125 దేశాలలో ఆకలిలో భారత్ 11వ స్థానంలో ఉంది దేశానికి స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా ఇంకా ఆకలి కేకలతో వెనుకంజులో ఉండడం అంటే కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అయిన విషయం అన్నారు. మరొకవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం బడా పెట్టుబడుదాలకు దారా దత్తం చేస్తున్నారు తక్షణమే కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని అన్నారు లేనియెడల సరియైన సమయంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు కార్యక్రమం సదాశివపేటలో సక్సెస్ అయిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింలు రాజు కృష్ణమూర్తి మల్లేశం శ్రీనివాస్ సంజీవులు రవికుమార్ నాగరాజ్ అంజయ్య మల్లేష్ వివిధ అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ మున్సిపల్ వివిధ పిఈడి, పెన్నార్, ఎంఆర్ఎఫ్, బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# ఉదయగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు మితిమీరిపోతుంది

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ గండిపాలెం రోడ్డు పోలీస్ స్టేషన్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో ప్రతిరోజు ట్రాఫిక్ నిలిచిపోతుంది. ఉదయం 10 గంటలకు, సాయంత్రం 3 నుంచి 4:00 వరకు ట్రాఫిక్ ఏర్పడుతుంది. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా దుకాణాల సముదాయాల ఎదుట కార్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు యజమానులు నిలిపివేస్తున్నారు ముందే ఇరుకు రోడ్లు కావున సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోర-



# ఉదయగిరి లో తాగునీటి సరఫరాకు శ్రీకారం చుట్టారు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలో బీసీ కాలనీ పూసల కాలనీ ఎస్టీ కాలనీలలో ట్యాంకర్లతో తాగునీటి సరఫరాకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉదయగిరి సచివాలయం బిట్ -3 వైసీపీ వైస్ ఎంపీపీ మట్ల శాంతి ఆధ్వర్యంలో వైసీపీ బీసీ నాయకులు మట్ల రామయ్య, లక్ష్మయ్య లు తమ సొంత నిధులతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రతి ఏటా లాగా ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని పట్టణంలో నీరు అవసరమైన ప్రజలు తమకు తెలపాలన్నారు. ప్రజలకు దాహం వేస్తుంది అంటే మట్ల రామయ్య లక్ష్మయ్య గుర్తొస్తారు వారి సొంత నిధులతో బ్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేస్తుంటారు అందుకే ప్రజలు వారంటే ఇష్టం ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువగా పాల్గొన్నారు



# ఉదయగిరి పట్టణంలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చింది.

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లో కోతులు బెడద వందల సంఖ్యలో గుంపులుగా తయారై తినుబండారలు నిత్యవసర వస్తువుల ప్యాకెట్లు డబ్బాలను తీసుకువెళ్లి ధ్వంసం చేస్తున్నాయి. నివాసాల్లో ఉండే మహిళలు అడ్డుకోగా వారిపై దాడులకు దిగి గాయపరుస్తున్నాయి. చిన్నపిల్లలు వృద్ధుల చేతుల్లో ఉన్న లగేజ్ కవర్లు సైతం లాక్కెళ్తున్నాయి. ఇంటి తలుపులు తీయాలన్న మహిళలు జంకుతున్నారు. ప్రభుత్వం వారు వెంటనే చర్యలు తీసుకొని కోతుల నుండి మహిళలకు రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు




# ఉదయగిరి పట్టణంలోనీ ప్రధాన వీధుల్లో మురికి నీరు పారుదల నిత్య కృత్యమైంది.



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్టణంలోని ప్రధాన వీధుల్లో మురికి నీరు పారుదల నిత్య కృత్యమైంది ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన చిన్న పాటి మురికి కాలువలు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో పేర్కొనిన మురికి నీరు కాలువల్లో పారకుండా రోడ్లపైకి ప్రవహిస్తున్నాయి. దీంతో తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ దర్గా సమీపంలో నీరు రావడంతో వాహన చోదకులు పాదాచారులు ఆ నీటిలోనే వెళ్ళక తప్పడం లేదు. కావున పంచాయతీ అధికారులు చొరవ చూపి మురికి నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపు ఖాయం మేకపాటి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు ఉదయగిరి మండల పరిధిలోని అప్ప సముద్రంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు యాదవ్ మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మేకపాటి కి ఘనస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుపెంట ఓబుల్ రెడ్డి వాకాసుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# విజయవాడలో జరిగే నిరవధిక సమ్మెను వీఆర్ఏలు జయప్రదం చేయాలని

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ పాల. కృష్ణకు వీఆర్ఏలు వినతిపత్రం శుక్రవారం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పే స్కేల్ జీతాలు డి ఎ బకాయిలు నామినేలను వీఆర్ఏలుగా గుర్తించడం ప్రమోషన్ డిమాండ్ల పరిష్కారానికి ఫిబ్రవరి 18 19 20 తేదీలలో విజయవాడలో రిలే దీక్షలు 20వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె వీఆర్ఏలు పాల్గొన్నారు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు దుర్గయ్య కోరారు రాష్ట్ర మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వీఆర్ఏల జీతాన్ని 15 వేలకు పెంచుతామని 20 18 నుండి కోత విధించిన డిఏ బకాయిలను చెల్లిస్తామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో వాగ్దానం చేశారన్నారు అధికారంలోకి వచ్చి ఐదేళ్లు గడు-స్తున్న నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. నామినీలను వీఆర్ఏలుగా గుర్తించడం లేదు అర్హులైన వారికి వాచ్మెన్ అటెండర్ విఆర్ఓ రికార్డ్ అసిస్టెంట్ డ్రైవర్ కాలి పోస్టులలో ప్రమోషన్ ఇవ్వడం



లేదు దీర్ఘకాలికంగా ఈ సమస్యలు పరిష్కారం కోసం నిరువధక సమ్మెలో పాల్గొనాలని వీఆర్ఏల సంఘం అధ్యక్షులు దుర్గయ్య కోరారు ఈ కార్యక్రమంలో ఏ శ్రీనివాసులు పురుషోత్తం చిన్న ఫరీద్ శ్రీనివాసులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకర్లు లక్ష్యాలను సాధించాలి




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి క్లస్టర్ పరిధిలోని వివిధ బ్యాంకుల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రదీప్ కుమార్ సూచించారు ఉదయగిరి శ్రీ శక్తి భవనంలో బ్యాంకర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు స్వయం సహాయక సంఘాలు రైతులకు విరివిగా రుణాలు అందించాలన్నారు రుణ రికవరీ శాతాన్ని పెంచాలని ఆదేశించారు రుణాల మంజూరు లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల బ్యాంకులో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు

# చదువుల చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయం



ప్రముఖ ఆన్‌లైన్ కోచింగ్ సంస్థ ఎడెక్స్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

అమరావతి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : రైట్ టు ఎడ్యుకేషన్ అన్నది పాత నినాదం.. 'నాణ్యమైన విద్య అన్నది హక్కు' ఇది కొత్త నినాదమని, మన విద్యార్థులు ప్రపంచంతో పోటీపడి మెరుగైన ఉద్యోగాలు సాధించాలని సీఎం జగనన్న అన్నారు. ప్రముఖ ఆన్‌లైన్ కోచింగ్ సంస్థ ఎడెక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం జగనన్న సమక్షంలో విద్యాశాఖ, ఎడెక్స్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా సీఎం జగనన్న మాట్లాడుతూ."ఏపీలో చదువుల చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయం. రైటు టు ఎడ్యుకేషన్ అన్నది పాత నినాదం. నాణ్యమైన విద్య అన్నది హక్కు ఇది కొత్త నినాదం. ప్రపంచంతో మనం పోటీపడుతున్నాం. మన విద్యార్థులు మెరుగైన ఉద్యోగాలు సాధించాలి. నాణ్యమైన విద్య ద్వారానే ఇది సాధ్యం. విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉండాలి. అప్పుడే మన విద్యార్థులకు మెరుగైన అవకాశాలు వస్తాయి. ఉన్నత విద్యలో మనం వేస్తున్న అడుగులు ఫలాలు ఇవ్వాలంటే బహుశా నాలుగైదేళ్లు పట్టొచ్చు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు సమూల మా-ర్పులు తెచ్చాం. మానవ వనరులపై పెట్టుబడి అనేది ప్రధాన అంశంగా భావిస్తున్నాం. ప్రతి అడుగులోనూ చిత్తశుద్ధి, అంకిత భావం చూపిస్తున్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టాం.




గ్లోబల్ సిటిజన్ కావాలంటే మన భాషలో మార్పులు రావాలి. ప్రపంచస్థాయిలోనే పోటీపడాలి.. లేకుంటే మన భవిష్యత్ మారదు. నాడు%--%నేడు, అమ్మ ఒడి, గోరుముద్దతో మన ప్రయాణం ప్రారంభమైంది. టెన్త్ విద్యార్థులకు ఐబీ విద్యాబోధన అందించే దిశగా అడుగులు. ఐబీ ప్రతినిధులతో ఒప్పందం చేసుకున్నాం. వచ్చే విద్యా సంవత్సరం టీచర్లకు సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిపెట్టాం. ఆరో తరగతి నుంచి ప్రతి క్లాస్‌రూమ్‌ను డిజిటలైజేషన్ చేస్తున్నాం. పిల్లలకు చదువులు సులభతరంగా అర్థమయ్యేలా ట్యాబ్‌లు ఇస్తున్నాం. బైజూస్ కంటెంట్‌తో అనుసంధానం చేశాం. ఈ ప్రయాణం%ఔా% ఇక్కడితో ఆగిపోకూడదు" అని సీఎం జగనన్న అన్నారు. అత్యున్నత విద్యలో అత్యున్నత విద్యలో కూడా ఇలాంటి అడుగులు వేయాల్సిన అవసరాన్ని భావించి దానిపై కూడా దృష్టిపెట్టాం. ఈ ఐదేళ్లలో కూడా హయ్యర్ ఎడ్యుకేషన్‌పై పెట్టిన ధ్యాస ఇక ముందు ఎవ్వరూకూడా పెట్టలేదు. పేదరికం పిల్లల చదువులకు అడ్డురాకూదు. దీనికోసం పూర్తి ఫీజు రియింబర్స్ మెంట్ ఇచ్చాం. ప్రతి ఏటా జూన్-జులై, అలాగే విద్యాసంవత్సరం చివర్లో కూడా వసతి దీవెన అందిస్తున్నాం. ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్యప్రణాళిక తీసుకు వచ్చాం. డిగ్రీలో కూడా బైలింగువల్ టెక్ట్స్ బుక్స్ తీసుకు వచ్చాం. డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కూడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు.. 400కు పైగా ద్విభాషా పాడ్ క్యాస్ట్‌లు.. తీసుకొచ్చాం. రాష్ట్రంలోని 18 యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న 3,295 పోస్టుల భర్తీచేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి, నియామక ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. 2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే %చీూాజ% గుర్తింపు పొందగా, ఈరోజు రాష్ట్రంలో%చీూాజ% గుర్తింపు పొందిన విద్యా సంస్థలు 437 ఉన్నాయి. ఎడెక్స్‌తో ఈరోజు ఒప్పందం మరో అడుగు దాదాపు 2వేలకు పైగా కోర్సులు మన పాఠ్యప్రణాళికలో వర్టికల్స్‌కింద మన పిల్లలకు అందుబాటులోకి వస-్తున్నాయి. ఐంఐటీ, ఎల్ఎస్ఈ, హార్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సులుకూడా దీనిద్వారా నేర్చుకోవచ్చు. క్రెడిట్స్ మన పాఠ్యప్రణాళికలో భాగం అవుతాయి. మన దగ్గర అందుబాటులో లేని కోర్సులు కూడా నేర్చుకునే అవకాశం ఉంటుంది. అత్యుత్తమ యూనివర్శిటీల నుంచి సర్టిఫికెట్లు ఉండడంవల్ల ఉద్యోగం సాధనమరింత సులభతరం అవుతుంది. మన పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి విద్య మాత్రమే. నాణ్యమైన విద్య వారికి అదించగలిగితే వాళ్లు పేదరికం నుంచి బయటపడతారు. మంచి కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయి. టాప్ -50 ర్యాంకింగ్స్‌లో ఉన్న 320 కాలేజీల్లో సీటు వస్తే.. రూ.1.2 కోట్ల వరకూ కూడా ప్రభుత్వమే చెల్లిస్తోంది" అని సీఎం జగనన్న అన్నారు.

# ఉదయగిరిలో దాడులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలో శుక్రవారం నెల్లూరు ప్రకాశం బాపట్ల జిల్లాల లీగల్ మెట్రాలజీ అధికారులు దుకాణాలలో దాడులు నిర్వహించారు పట్నం లోనిపలు దుకాణాలలో అనుమతులు లేని ఎలక్ట్రానిక్ నాన్ ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు డిప్యూటీ కంట్రోలర్ కె ఐ జాక్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తూనికల యంత్రాలకు ముద్రలు వేయించుకోవాలని కోరారు అలాగే తూనికలు కొలతలు సక్రమంగా ఉండాలని కోరారు



# నువ్వు పంటలలో సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనలు.

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిది) :కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూర్ సస్యరక్షణ శాస్త్రవేత్త డా విజయ్ కుమార్ నాయక్ అద్వార్యములో నువ్వు పంటలో సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శన ను నిర్వహించారు సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనలో బాగంగా రైతులకు నువ్వు పంటను ఆశించు బూడిద తెగులు, వెర్రి తెగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు మంకోజెబ్, ఇమీడక్లోప్రిడ్ మరియు నీటిలో కరిగే గంధకం మందులను 50 మంది రైతులకు శాస్రతవేత్త డా. విజయ్ కుమార్ నాయక్ పంపిణీ చేశారు. అదేవిదంగా ప్రస్తుతం నువ్వులో బూడిద తెగులు గమనించి అని దీని నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేయాలని తెలియచేశారు. మండల వ్యవస్థాధికారి రామ్ మోహన్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూర్ ఆధ్వర్యములో బూదవాడ గ్రామములో నువ్వు పంటలో పురుగులు, తెగుళ్ల నివారణకు ఇచ్చిన మందులను సక్రమంగా ఉపయోగించు కొవాలని



తెలియా చేయాసారు. ఈ కార్యక్రమం లో బూదవాడ గ్రామ వ్యవసా-య అధికారి మల్లికార్జున మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో సిఐటియు ఆధ్వర్యంలో భారత్ బంద్ భాగంగా ఉదయగిరిలో బంద్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం ఉదయగిరిలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మెను అన్ని వర్గాలు చేయాలని కోరారు అలాగే నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని అన్ని పంటలకు స్వామినాథ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధర నిర్ణయించి ధరలు అమలయ్యేటట్లు పార్లమెంట్లో చట్టం చేయాలి అని రైతుల రుణాలు రద్దు చేయాలని కేంద్రం ప్రవేశపెట్టిన 20 22 విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని వ్యవసాయ పంపుసెట్లకు గృహాలకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగింపు ప్రక్రియ ను వెంటనే ఆపాలని ఆహార భద్రత చట్టం వెంటనే అమలు చేయాలని సాగు చేస్తున్న వాస్తవ కౌ లు రైతులకు నష్టపరిహారము ఇవ్వాలి భీమా సౌకర్యం రుణ సౌకర్యం కల్పించాలని ఉపాధి హామీ చట్టం సక్రమంగా అమలు చేయాలని కేంద్రం బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని 200 పని దినాలు కల్పించాలని 600 రూపాయలు కూలి ఇవ్వాలని భూ హక్కు చట్టం 27.. 23ను ఉపసంహరించాలని చుక్కల భూములకు పేదల సాగు చేసుకుంటున్నా అన్ని రకాల ప్రభుత్వ




భూములకు పట్టాలు ఇవ్వాలని వాహనదారులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీని ప్రైవేట్ సంస్థలను అప్పగించరాదు మోటర్ ట్రాన్స్పోర్ట్ చట్టం 106 1.2 లను ఎత్తి-వేయాలని విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపివేయాలని తదితర అంశాలపై స్థానిక బస్టాండ్ సెంటర్ నందు బంద్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు రమణయ్య షాబుద్దీన్ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# ఏటూరు పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

చేజర్ల ఫిబ్రవరి 16 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండలంలోని ఏటూరు గ్రామంలోని రెండు ప్రాథమిక పాఠశాలలకు శుక్రవారం స్వర్గీయ సోమవరపు జయరామిరెడ్డి పండరిదాసు వర్ధంతి సందర్భంగా వారి కుమారులు విఠల్ రెడ్డి వారి శ్రీమతి మరియు మనవడు భరద్వాజలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులందరికీ పలకలు నోట్ బుక్స్ పెన్స్ పెన్సిల్స్ షార్నర్స్ అరేజెర్స్ లను మరియు పండ్లు స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కళాధర్ మస్తానయ్య ఆదూరుపల్లి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రమేష్ బాబు గ్రామనాయకులు రఘు రామిరెడ్డి సిఆర్పి శ్రీనివాసులు స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అందరు విద్యార్థులకు ప్రతి సంవత్సరం రథసప్తమి రోజున విఠల్ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యాసామాగ్రిని



అందజేస్తున్నందులకు వారికి వారి కుటుంబ సభ్యులకు గ్రామస్థులు మరియు ఉపాధ్యాయులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసా-

# జగనన్న పాలనలో లబ్దిదారుల చెంతకే సంక్షేమం

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.**

**ప్రతి గ్రామాభివృద్ధికి ప్రత్యేక మెనిఫెస్టో**

ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో గడప దాటకుంటానే లబ్దిదారుల చెంతకే సంక్షేమ పథకాలు అందాయని, ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి అన్ని వర్గాలను ఆదుకున్నారని, అలాంటి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు పరిధిలోని నెల్లూరుపాళెంలో విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వార్డు పరిధిలో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును ఎమ్మెల్యే మేకపాటి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి పర్యటిస్తూ ప్రజలను జగనన్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో తెలిపిన సమస్యలు పరిష్కారమవుతున్నాయా, సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయనే అంశాలను గురించి ఎమ్మెల్యే మేకపాటి స్థానికులను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి అందించలేనన్ని సంక్షేమపథకాలను ప్రజలందరికి అందచేశారని, మెనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పిన ముఖ్యమంత్రి మా జగనన్నే అన్నారు. ప్రతి పంచాయతీకి, ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం ప్రజాప్రతినిధులకు అందచేశారన్నారు. నెల్లూరుపాళెం వార్డు పరిధిలో సంక్షేమాభివృద్ధి పనుల కింద రూ. 17.29 కోట్లను ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్న అందచేశారని, రూ. 1.85 కోట్ల నిధులను జగనన్న లే అవుట్ కు ఖర్చు చేయడం జరిగఇందని అన్నారు. స్వంత స్థలాలు కలిగిన వారికి 34.1 లక్షలు అందచేశారని అన్నారు. అంతేకాక గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ. 20.4లక్షలను అభివృద్ధి పనులకు అందచేసినట్లు వివరించారు. అంతేకాక ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు ముందుగానే మెనిఫెస్టోను సిద్ధం చేసి ఫ్లెక్సీ రూపంలో వార్డులోనే ఏర్పాటు చేస్తున్నామని, రానున్న ప్రభుత్వంలో ఆ మెనిఫెస్టోలో చెప్పిన పనులన్నింటిని పూర్తి చేయనున్నట్లు





వివరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సిమెంటు రోడ్లు, సైడు కాలువులు, శ్మశానవాటికకు మౌళిక వసతుల కల్పనతో పాటు సెంటరల్ లైటింగ్ పనులు కూడా రానున్న రోజుల్లో పూర్తి చేస్తామని హామి ఇస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ డ్డి పరిపాలనలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధిని గుర్తించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో రైతుల, మహిళా పక్షపాతిగా వారి గుండెల్లో ముఖ్యమంత్రి జగనన్న చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని, ఆయనకు మనం ఇచ్చిన మాట ప్రకారం 175కు 175 స్థానాల్లో విజయం అందించాలని కోరారు. స్వంత నిధులతో ఆర్థిక సహాయం : 23వ వార్డులో విజయీభవ కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు షక్ మహబూబ్ బాష అనే వ్యక్తికి బ్రెయిన్ స్ట్రోక్ తగిలి కళ్లు కనిపించడం లేదని, కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉందని ఎమ్మెల్యే మేకపాటి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆమెకు రూ. 50వేలు స్వంత నిధులను అందచేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ పెద్దను జాగ్రత్తగా చూసుకోవాలంటూ కుటుంబసభ్యులకు సూచించారు. మర్యాదపూర్వకంగా విజయీభవ యాత్రలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆ వార్డు మాజీ కౌన్సిలర్ చెరుకూరు పద్మావతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపాటి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.

# సంగారెడ్డి జిల్లా: కంది మండలం నూతన ఎంపీడీవోకు సన్మానం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం : కంది మండల పరిషత్ నూతన ఎంపీ డి వో గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ శ్రీనివాసులు ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సాగదించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలన సమర్థవంతంగా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గురుపాదం, ఏపీవో, ఈసీ, సి ఓ, సాంకేతిక నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్స్ అందరూ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా గోదావరిఖని చౌరస్తా కేంద్రం వద్ద వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమములు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా గోదావరిఖని చౌరస్తా కేంద్రం వద్దలి %×ఖీఖ - ఌ×ఖీఖ% - ఇఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా %×ఖీఖ% తోకల రమేష్ , %ఌ×ఖీఖ% రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు, ఇఫ్ట్ ఈ. రాజేందర్ మాట్లాడుతూలికేంద్రంలో అధికారం ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం




తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రైతాంగానికి ఇచ్చినటువంటి హామీలు కార్మిక వర్గానికి ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకపోగా మొత్తం దేశం లో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు అన్నిటిని ఆదాని అంబానీలకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాడని రైతాంగాన్ని నిండా ముంచాడని రైతాంగానికి మద్దతుల గ్యారెంటీ చట్టం చేస్తానని హామీ ఇచ్చి మొండిచే చూపాడు అని స్వామినాథం సిఫార్సులు అమలు చేస్తానని అమలు చేయలేదని రైతాంగం పై 40 వేల కేసులు ఎత్తివేస్తానని హామీ ఇచ్చినటువంటి మోడీ ఇవాళ ఇచ్చిన హామీలను మర్చిపోయి పంజాబ్ హర్యాన రైతులు ఇవాళ ఢిల్లీ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున హామీలు అమలు చేయ-ౕమని పోరాడుతుంటే వాళ్లపై టీయార్ గ్యాస్ ప్రయోగిస్తున్నటువంటి దుర్మార్గ పరిస్థితిని కొనసాగిస్తున్నాడని ఇవ్వల్ల నిరుద్యోగం దేశంలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో విపరీతంగా పెరిగిపోయిందని దారిద్రం పెరిగిపోయిందని ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం 80 కోట్ల మందికి దారిద్రంలో మగ్గుతున్నారని ఇవాల వికసిత భారత పేరుతో అభివృద్ధి చేస్తున్నామని పేరుతో మతతత్వ విధానాన్ని కొనసాగిస్తున్నటువంటి మోడీ దేశ ప్రజలకు చేసింది శూన్యమని అనేక హామీలు ఇచ్చినటువంటి మోడీ సర్కార్ ఇప్పటికైనా స్వామినాథన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటులో చట్టాన్ని అమలు చేయాలని 50% కలిపి మద్దతుగా గ్యారంటీ చట్టం చేయాలని పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని 60 ఏళ్లకు భయపడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాలను మంత్రివర్గంలో తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని నాలుగు లేబర్ కోటం రద్దు చేయాలని విద్యుత్తు సవరణ బిల్లు 2022 ఉపసంహరించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు మరియు పెన్షన్ రైతాంగానికి 10,000 చెల్లించాలని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పెంచాలని రైల్వే రక్షణ విద్యుత్తు సహా ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ లో ప్రైవేటీ కరణ చేయరాదని ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే సమ్మెలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పాల్గొనకపోవడం తెలంగాణ సమాజం అంతా గమనించాలని కోరుతున్నాం. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోజులు కొట్టే నేతలు సమ్మెలో ఎందుకు కలిసి రాలేదు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఇంక ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్ కోడిపుంజుల లక్ష్మి, కలువల రాయమల్లు, జి రాములు, మార్త రాధ,రాజయ్య, లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా మహబూబ్ సాగర్ చెరువులో ఉన్న గుర్రపు డెక్కన్ తొలగించండి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టి. మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మహబూబా సాగర్ చెరువులో మొత్తం పిచ్చి మొక్కలు గుర్రపు డెక్కన్ వ్యాపించడంతో గ్రాండ్ ను తలపిస్తుంది అంతేకాకుండా ఈ చెరువులో పటంలోని మురుగంత కలుస్తుండటంతో నీళ్లు కంపు కొడుతున్నాయి దుర్గంధాన్ని భరించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు స్థానికులు చెరువును శుభ్రం చేయించాలని కోరుచున్నారు. ఇది ఇలా ఉండగా సంగారెడ్డి లోని పట్టణ ప్రజలు చెరువు ఆవరణలో ఉన్న కాలనీలు అందరు కూడా చెత్తాచెదారంను చెరువులో పడేయడం వల్ల కాలుష్యం ఎక్కువైతుంది అలాంటప్పుడు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి చెరువు కట్టపై మొత్తు పానీయాలు తాగే వారు కూడా పెరిగిపోయారని స్థానికులు చెప్తున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని



పట్టణవాసులు కోరుచున్నారు.

# దుబ్బాక మాజీ ఎమ్మెల్యే పిలుపు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే విజయ సంకల్ప బస్సు యాత్రలో అందరు భాగస్వాములు కావాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభం గానున్న విజయ సంకల్ప బస్సు యాత్ర రాజా రాజేశ్వరి క్లస్టర్ స్నానక సమావేశంలో ఆయన పాల్గొని ఉన్నారు. లోకసభ ఎన్నికల పార్టీ గెలుపు ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క మండల అధ్యక్షులు ప్రతి ఒక్క ఎమ్మెల్యే ప్రతి ఒక్క సర్పంచులు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు.



# “సంగారెడ్డిలో ఇద్దరికీ జైలు శిక్ష డ్రంక్ అండ్ డ్రైవ్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం 16 ఫిబ్రవరి :సంగారెడ్డి పట్టణ కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఆరుగురికి కోర్టు జరిమానా విధించింది. సంగారెడ్డి ట్రాఫిక్ సిఐ సుమన్ కుమార్ మాట్లాడుతూ. డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇటీవల ఆరుగురుని పట్టుకున్నామని అన్నారు. పట్టుబడిన వాహనదారులను గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరు పరచగా, జడ్జిగారు నలుగురికి రూపాయలు 10000 చొప్పున జరిమానా, ఇద్దరికీ ఐదు రోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ప్రజలు ఎప్పుడు పడితే అప్పుడు తాగకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ కు పట్టుబడకుండా ఛానల్లో వేసుకోకుండా ఉండాలని సిఐ కోరారు.




# సంగారెడ్డి విధులు బహిష్కరించిన కార్మికులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం 16 ఫిబ్రవరి :సంగారెడ్డి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ తొలగించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం విధులను బహిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ. విధుల నుంచి తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు ధర్నాలు కార్మికులందరూ పాల్గొన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ మొండి వైఖరిని తగ్గించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడు జరిగే కార్మిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయండి :సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం

వాస్తవతెలంగాణ పుల్కల్ :నేడు జరిగే కార్మిక సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నాడు సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి ప్రతిరోజు 600 రూపాయలు కూలి వచ్చేలా చూడాలన్నారు. కేంద్రంలో ఉన్న భాజాప ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. అట్టడుగు పేదలుగా ఉన్న వ్యవసాయ కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీలు ఎర్రటి ఎండలో పనిచేసిన సమయానికి డబ్బులు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఇకనుండి ఉపాధి హామీలు పనిచేస్తున్న ప్రతి కార్మికునికి 200 రోజులు పని కల్పించడమే కాకుండా ప్రతిరోజు 600 రూపాయలు కూలి వచ్చేలా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వెంటనే బడ్జెట్లో రెండు లక్షల కోట్లు వెంటనే విడుదల చేయాలని వారన్నారు. స్వామినాథన్ కమిషన్ సిపారస్తుల ప్రకారం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా రైతులకు కావలసిన ఎరువులు



పురుగుమందులను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు జరిగే సమ్మె గ్రామీణ బందు లో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ సిఐటియు నాయకులు. మైపాల్ నర్సింలు .సత్యనారాయణ. సాయిలు .మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా అదరపు ఎస్పీగా సంజీవరావు బాధ్యతలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :

సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా సంజీవరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ రూపీస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. 1995 బ్యాచ్ కు చెందిన సంజీవరావు గత ఏడాది జూన్లో అదనం పదోన్నతి పొందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా పోలీస్ శాఖకు తన వంతుగా పూర్తి సేవలు అందిస్తానని చెప్పారు కార్యాలయ సిబ్బంది పోలీసులు ఆయనను సన్మానించారు.



# మోదీ గద్దె దిగేంత వరకు పోరాటం ఆగేది లేదు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) :కార్మిక కర్షక సంఘాల సమ్మె సందర్భంగా ఎస్ కె ఎస్, కార్మిక సంఘాల నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్యం కేంద్రం లో అధికారము లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల లను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేసింది... పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడు లను తెచిందన్నారు.వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి కంపెనీ వ్యవసాయానికి ఎర్ర కార్పెట్ వేసిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకింగ్, ఇన్స్ రెన్స్, రైల్వే, విమానయాన, అడవులు, గ్యాస్, పెట్రోలియం, లాంటి సంస్థలను ప్రయివేట్ సంస్థలకు అమ్మిందన్నారు.మోదీ అధికారము లోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తూ మనువాధ సిందాంతాన్ని తెస్తున్నాడనీ వారు ఆరోపించారు.2024లో తిరిగి బిజేపి అధికారము లోకి వస్తే దేశం లో మత ప్రాతిపదికన పాలన చేసి దేశాన్ని హిందూ రాజ్యాంగ, పాసిస్టు పరి పాలన చేస్తాడని వారు ఆన్నారు... ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో వందలాది మంది మున్సిపల్, అంగని వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, పెయింటర్ వర్కర్స్, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొనీ ర్యాలీ నిర్వహించారు.... ఈ సందర్భంగా సీఐటీయూ కార్యాలయం ముందు భారీ సభ నిర్వహించారు...ఈ సందర్భంగా సూర్యాపేట నియోజక వర్గంలో లో ఉన్న అంగని వాడి,



ఆయా లు అన్ని సెక్టార్ లనుండి %దీ=ఖ% సంఘాన్ని కి రాజీనామ చేసి సీఐటీయూ లో చేరడం జరిగిందీ.కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం రాంబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, కె వి పీస్ జిల్లా కార్యదర్శి కోట గోపీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి, ఎల్గురి గోవింద్ సాయి కుమార్, యాతకుల వెంకన్న , దశరథ, శివ, అంగాని వాడి టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు బో భాస్కరమ్మ, గుండగానీ సుజాతా, తంతేనపల్లి సుజాతా, జ్యోతి, అనితా, దనియాకులా శ్రీను, ఎరుకల వెంకన్న, యేసు ,%ూఖీ×% జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, జె నర్సింహా రావు %+వీూ% జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బీర్ఎస్

**కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి వల్లే జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ విమర్శించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని అన్నారు.మాజీ సీఎం కేసిఆర్ నల్లగొండ సభలో మాట్లాడిన తీరు దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందని విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరంలో బిఆర్ఎస్ హయాంలో అనేక ప్రభుత్వం పాఠశాలలు మూత పడ్డాయని, లేక ఉంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురు చూశారని అన్నారు. పేరుకే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన బోధించడానికి ఉపాధ్యాయులు లేక గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో టిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేసిందని విమర్శించారు. లక్షలాదిమంది నిరుద్యోగులు కష్టపడి కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు వెచ్చించి పరీక్షలు రాస్తే పేపర్ లీకేజీలతో అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ పాపం బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. 9 ఏళ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2నెలలు పూర్తి కాలేదు అప్పుడే మా ముఖ్యమంత్రి మీద, ప్రభుత్వం మీద నిందలు వేయడం సిగ్గు చేయడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు.



# జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలి.

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆదివారం ఆత్మకూరులో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తూ, నిరంతరం ఉపాధ్యాయ సంక్షేమం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న ఏకైక సంఘం టిఎస్ యుటిఎఫ్ అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , విశిష్ట అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య చావారవి రానున్నారు, కావున ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలువేరు



అనిల్ కుమార్, సీనియర్ నాయకులు మట్టా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సోని, సభ్యులు కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత, విజయ్ రెడ్డి, వెంకటేశ్వర్లు,పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ క్రిస్టియన్ సెల్ తిరుపతి జిల్లా కార్యదర్శి గా మద్దూరు స్వరూప్

కోట వాస్తవ తెలంగాణ న్యూస్ :కోట మండలం కొక్కుపాడు కి చెందిన మద్దూరు స్వరూప్ కు వైస్సార్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ తిరుపతి జిల్లా కార్యదర్శిగా నియామకం కార్యదర్శిగా నియమించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు మరియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త శాసనమండలి సభ్యులు మేరిగా మురళి గారికి కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి కి నేదురుమల్లి హరీష్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు నాకు ఇచ్చిన ఈ భాద్యతను క్రైస్తవుల అభ్యునతి కోసం మరియు రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ జగనన్న గెలుపు కోసం మురళి అన్న గెలుపు కోసం సైనికుడిలా పనిచేస్తానని తెలియజేసారు



# చిన్న మొత్తాల పొదుపు ఆర్థిక ప్రగతికి మలుపు

**- మార్గదర్శి చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ కిరణ్**

**- పేటలో మార్గదర్శి చిట్ ఫండ్స్ 113వ బ్రాంచ్ ప్రారంభం :** చిన్న మొత్తల పొదుపు ప్రతి ఒక్కరి ఆర్థిక అభివృద్ధికి మలుపు అని మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ కిరణ్ అన్నారు. సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) : శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై శ్రీ చైతన్య స్కూల్ పక్కన మార్గదర్శి చిట్ ఫండ్స్ 113వ బ్రాంచ్ ను లాంచనంగా ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మార్గదర్శి చిట్ ఫండ్స్ బ్రాంచ్ ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు తమ చిన్న మొత్తాలను పొదుపు చేసుకునేందుకు మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎంతో దోహదపడుతుందన్నారు. లిగత 60 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో అమూల్యమైన సేవలతో ఎంతోమంది ప్రజల ఆర్థిక అభివృద్ధికి పాటుపడిన ఘనత మార్గదర్శి చిట్ ఫండ్స్ దక్కుతుందన్నారు. సూర్యాపేట జిల్లా ప్రజలు మార్గదర్శి చిట్ ఫండ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10700



కోట్ల టర్నోవర్, 3 లక్షల మంది వినియోగదారులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడు, కర్ణాటకలో అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి చిట్ ఫండ్స సూర్యాపేట మేనేజర్ వై శ్రీనివాస్, మార్గదర్శి చిట్ ఫండ్స ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ పెద్ద చెరువు పనులను పరిశీలించిన అధికారులు





మేడిపల్లి పీర్జాదిగూడ వాస్తవ తెలంగాణ న్యూస్:హైకోర్టు ఆదేశాల మేరకు రాష్టంలోని వివిధ చెరువుల సంరక్షణ మరియు అభివృద్ధి యొక్క పురోగతిని పరిశీలించేందుకు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గాడి ప్రవీణ్ కుమార్ మరియు రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ టి శ్రీకాంత్ రెడ్డి నేతృత్వం లోని కమిటీ సభ్యుల బృందం, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ త్రిశేశ్వర్ రావు కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు (మినీ ట్యాంక్ బండ్) ను సందర్శించారు.ఈ సందర్బంగా పీర్జాదిగూడ పెద్ద చెరువును మొదటి హెచ్ఎండిఏ నిధులు సుమారు రూ 13.5 కోట్లతో బండ్ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రెండవ దశలో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు చెరువు సంరక్షణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. ప్రజలను వరదముంపు నుండి రక్షించాలనే ఉద్దేశ్యంతో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎస్ ఎన్ డి పి ద్వారా బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ 110 కోట్లతో స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణం పనులు చేపట్టామని.. పనులు పూర్తయితే చెరువును పూర్తిగా శుద్ధి చేసి డ్రైనేజి నీటిని చెరువులో కలవకుండా చేయడంతో మూసి వద్ద ఏర్పాటు చేసే %ూ% ద్వారా డ్రైనేజి శుద్ధి చేయడం జరుతుందన్నారు. తద్వారా చెరువులో వర్షపు నీరు ఒడిసి పట్టడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించే అవకాశం ఉంటుందన్నారు.చెరువుల అభివృద్ధి, సంరక్షణతో పాటు అన్యాక్రాంతం కాకుండా ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేయడం, అక్రమణలపై తీసుకోవలసిన చర్యలు మొదలైన అంశాలను పరిశీలించి నివేదికలో పొందు పరచడంజరుగుతుందన్నారు.పీర్జాదిగూడ పెద్ద చెరువు బండ్ యొక్క అభివృద్ధిపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి ఎస్ ఈ ఆనంద్, డి ఈ పవన్, ఇరిగేషన్ డి ఈ ఈ ఉషారాణి, ఏఈ పరమేష్, పీర్జాదిగూడ కమీషనర్ త్రిశేశ్వర్ రావు, ఎమ్మార్వో హసీన, నాయకులు అలవాల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏథికల్ ఓటింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు ,పట్టణ నవ యువ ఓటర్లకు అవగాహన సదస్సు

**డీపీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్**

ఏలూరు వాస్తవ తెలంగాణ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ : ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు పునాది వంటిదని, ఏథికల్ ఓటింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ అన్నారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లాలో ఏలూరు సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల, చింతలపూడి, బుట్ట యిగుడెం, జంగారెడ్డి గూడెం, కామ వరపుకోట ,కైకలూరు, ఉంగుటూరు డిగ్రీ కాలేజీలలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ అధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్ విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారీ ఆదేశాలతో ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకమైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత పై పట్టణ ఓటర్లు పూర్తిస్థాయిలో పోలింగ్ వెళ్లే విధంగా ప్రోత్సాహించడానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా స్వీప్ యాక్షన్ ప్రణాళిక అమలుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటర్లలో చైతన్యం కోసం, ఓటు హక్కు వినియోగం కోసం, పట్టణ ఓటర్లు పూర్తిస్థాయిలో పోలింగ్ వెళ్లే విధంగా ప్రోత్సాహించడాని మరియు పట్టణ నవ యువ ఓటర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. మహిళా ఓటర్ల ప్రేరణ లక్ష్యంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. రెండో రోజు కార్యక్రమాలలో భాగంగా స్వీప్ అని విద్యార్థులతో డీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరమాల కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినులు, పాల్గొన్నారు.

# రామగుండం ఏసిపి ని కలిసిన అర్జీ.1 ఏజిఎం లక్ష్మీనారాయణ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: ఈరోజు అర్.జి.1 ఏరియా ఏజిఎం లక్ష్మీనారాయణ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ వీరారెడ్డి నూతనంగా రామగుండం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా భాధ్యతలు చేపట్టిన శ్రీ మడత రమేష్ ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది.వారికి స్వాగతం తెలుపుతూ వారికి పూల బోకే అందించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ శ్రీ ఉమేష్, చంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు వ్యవసాయ పనిలో తక్కువ ఎరువుల వాడి సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలి

ఖమ్మం వాస్తవ తెలంగాణ :రైతులు వ్యవసాయ పనిలో తక్కువ ఎరవుల వాడి సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలి ఖమ్మం వాస్తవ తెలంగాణ :ఈరోజు కూసుమంచి తిరుమలయపాలెం ఖమ్మం రూరల్ మరియు రఘునాధపాలెం మండలాల రైతులకు మరియు బయ్యర్స్ కు డిజిటల్ గ్రీన్ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బయ్యర్ మరియు సెల్లర్ మీట్ ఖమ్మంలోని ఎస్ పార్క్ హోటల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ రైతులు పురుగుమందులు మరియు ఎరువులు తక్కువగా వినియోగించి నాణ్యమైన ఉత్పత్తి సాధించాలని మరియు సేంద్రియ పద్ధతిలో మిర్చి సాగు చేసి నాణ్యమైన ఉత్పత్తి సాధించి రైతులకు ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. డిజిటల్ గ్రీన్ వారు కృత్రిమ మేధస్సు ఆధారిత సూచనలు రైతులకు అందజేసి వారి యొక్క మిర్చిని ఫామ్ గేట్ దగ్గర కొనుగోలు చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు .జిల్లా ఉద్యాన అధికారి అనసూయ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అధికంగా మిర్చి పంట సాగు చేస్తున్నారని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో డిజిటల్ గ్రీన్ మరియు వ్యవసాయ, ఉద్యాన శాఖలు సాగు బాగు కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మిర్చి కొనుగోలుదారులు మరియు ఖమ్మం జిల్లా లోని కూసుమంచి ఖమ్మం




రూరల్ తిరుమల పాలెం రఘునాథ్ పాలెం మరియు మెహబూబా జిల్లాలోని రైతులకు వారి యొక్క మిర్చి నమూనాలను తీసుకొని వచ్చి నాణ్యతను మరియు రేటును నిర్ణయించే ఒక ప్లాట్ఫార్మ్ గా ఈ యొక్క సమావేశాన్ని వినియోగించుకోవాలని డిజిటల్ గ్రీన్ వారు మరియు సాగు బాగు రాష్ట్ర కన్సల్టెంట్ భాష తెలిపారు .ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర , పిడి,ఎమ్ఐపి రమణ ,మరిపెడ ఏడిఏ శోభన్ బాబు, డిజిటల్ గ్రీన్ కోఆర్డినేటర్ నరేంద్ర, ఏవోలు సీతారాంరెడ్డి, వాణి ,నాగేశ్వరరావు డిజిటల్ గ్రీన్ జిల్లా కోఆర్డినేటర్ యశోద ,ఏ ఈ ఓ లు రైతులు కొనుగోలుదారులు పాల్గొన్నారు

# ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా కృషి: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైకోర్టు శాఖ మేనేజర్ పి.రాకేష్






హైదరాబాద్: ఫిబ్రవరి,16, వాస్తవ తెలంగాణ న్యూస్ :యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైకోర్టు శాఖ కార్యాలయంలో బ్యాంకు ఖాతాదారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ పి.రాకేష్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న సేవలను ఖాతాదారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బ్యాంకు అన్ని సేవలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఖాతాదారుల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేకంగా బాక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఎం.రఘుకుమార్, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కు బిగ్ షాక్

-ఇక గులాబీ నీడన నిలువలేం
-ఖమ్మంలో డా.పులిపాటీ ప్రసాద్ నేతృత్వంలో మూకుమ్మడిగా నేతల రాజీనామా బాట
-ఓటమి చెందినా తీరు మార్చుకోనందుకే
-పార్లమెంట్ ఎన్నికల ముంగిట భారీ కుదుపు

ఖమ్మం ప్రతినిధి :ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ కు బిగ్ షాక్ తగిలింది.పార్లమెంట్ ఎన్నికల ముంగిట ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు రాజీనామా బాట పట్టారు. సీనియర్ నాయకుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ నేతృత్వంలోని ఆయన మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీని వీడారు. అసెంబ్లీ ఎన్నికలు ఆ తర్వాత పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు అగ్ర నేతల వ్యవహార శైలి కారణంగానే తాము పార్టీని వీడిపోతున్నట్లు నాయకులు ప్రకటించారు.కమ్మ రెడ్డి కాపు వైశ్య మాదిగ మాల తదితర అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఓసీ బీసీ మైనారిటీ ఎస్సీ ఎస్టీ క్రిస్టియన్ నాయకులు పార్టీని వీడారు. కుల మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేసి భవిష్యత్ లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి కృషి చేసే వారికే తమ మద్దతు ప్రకటించనున్నామని వెల్లడించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కారణాలివే ఎన్నో ఏళ్లుగా ఉద్యమ పార్టీగా ప్రజలకు పరిచయం ఉన్న టీఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పేరుతో బీఆర్ఎస్ గా మార్చిన కారణంగా పార్టీ ఉద్యమ స్వరూపం పూర్తిగా మారిపోయింది. జాతీయ పార్టీగా మార్పు చేసినప్పటికీ అందుకు తగిన కార్యాచరణను జాతీయ స్థాయిలో నిర్వహించలేకపోవడం వల్ల రాష్ట్రంలో పార్టీ పునాదులే దెబ్బతిన్నాయి. ఈ పరిణామంతో ప్రజల విశ్వాసం కోల్పోయాము. చివరికి వారి నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుని అధికారం కోల్పోయామన్నారు.ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను ఆకళింపు చేసుకోవడానికి వంద రోజుల గడువు ఇవ్వాలనేది మన పార్టీ సిద్ధాంతమే. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మూడో రోజు నుంచే విమర్శించడం ప్రారంభించాము.ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన వ్యవహారంగా మేం భావిస్తున్నాము. దీని వల్ల ప్రజల్లో మన పార్టీ మరింత పలుచన అయింది. అలాగే ప్రజాస్వామ్యయుతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్నెల్లలో కూలుస్తామని చేసిన వ్యాఖ్యలు కూడా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన చర్యగా భావించక తప్పదు. నాడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అన్న ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చిన నాదెండ్ల భాస్కర్ రావు చరిత్ర హీనుడిగా మిగిలిన సందర్భాన్ని మర్చిపోయి ప్రవర్తించడం విచారకరం.కృష్ణా జలాలు ఖమ్మం జిల్లాతో పాటు పక్కనే ఉన్న నల్గొండ జిల్లా రైతుల పంట పొలాలకు ఎన్నో దశాబ్దాలుగా జీవం పోస్తున్నాయి. ఈ జలాల వినియోగం విషయంలో పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాన్ని కాపాడేవిధంగా మీరు తీసుకున్న చర్యలు తెలంగాణ ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడానికి కారణమైంది. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మన పార్టీ కృష్ణా జలాల విషయంలో సరైన వైఖరిని అవలంభించకపోవడం శోచనీయమన్నారు.ఈ కారణాలతో పార్టీ జనంలో విమర్శల పాలవ్వడాన్ని మేము జీర్ణించుకోలేకపోతున్నాం. అందువల్లే ఖమ్మం నగరంలో కీలక విభాగాల నాయకులుగా ఉన్న మేము పార్టీ సాధారణ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాము.అంటూ నాయకులు ప్రకటించారు.ఎన్టీఆర్ ను విమర్శిస్తారా..?బడుగు బలహీనుల అభివృద్ధి కాముకుడు నందమూరి తారక రామారావు.తాడిత పీడిత వర్గాల బాంధవుడు ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం చేతికిచ్చి ఆపన్నుల కడుపు నింపిన ఆపద్బాంధవుడు.మండల వ్యవస్థను తీసుకొచ్చి పరిపాలనా వికేంద్రీకరణకు మూలాలు చూపిన సిసలైన పాలకుడు.ఇవన్నీ వెరసి కుల మత వర్గ వర్ణాలకు అతీతంగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో నిలుపుకున్న తెలుగు రాముడు నందమూరి తారక రామారావు.అలాంటి మహోన్నత వ్యక్తిని విమర్శిస్తారా..?అందరి బంధువైన ఆ మహానేతను అగౌరవ పరుస్తారా..?సినీ వినీలాకాశ వెండి తెరపై వెలుగులు చిమ్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ ను అవమానించే సాహసం మీకెక్కడిది..?అలాగే ఆ మహానేత రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయుడుపైనా విమర్శనాస్త్రాలు సంధిస్తారా..? రాజకీయ కుట్రలతో 52 రోజుల పాటు జైలులో మగ్గించినా మచ్చలేని చంద్రుడిలా తిరిగొచ్చిన బాబునీ మీరు విమర్శిస్తారా..? అసలు ఆ ఇద్దరినీ విమర్శించే ముందు మీ స్థాయినీ, మీ స్తోమతను ఒక్కసారి వెనుదిరిగి చూసుకోరా..?"ఇది ఎవరి ఆవేదనో గ్రహించారా..? తెలుగు నేలకు ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన తెలుగుదేశం వ్యవస్థాపకుడు



ఎన్టీఆర్ ని విమర్శించిన తెలంగాణ తండ్రీ కొడుకులు కేసీఆర్ కేటీఆర్ లను ఉద్దేశించి గులాబీ పార్టీ నేతలే వెళ్లగక్కిన ఆక్రోశం ఇది. అలాగే నేటి వాస్తవ తెలంగాణ చంద్రబాబును విమర్శించే నైతికత వారికెక్కడిదని ప్రశిస్తున్నారు.ఈ ఫలితంగానే తాము టీఆర్ఎస్ పార్టీలో ఇక ఇమడలేమని తెగేసి చెబుతున్నారు. గులాబీ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. తాము ఎవరి ప్రలోభాలకో లొంగి గులాబీ గూడుని వీడటం లేదని కేసీఆర్ కేటీఆర్ లు తమ స్థాయికి మించి అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నందుకే తమ మనోభావాలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఖమ్మం సమగ్రాభివృద్ధికి పాటు పడే వారికే తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు.పులిపాటి నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకి అత్యంత సన్నిహితుడు ఆయన. చూడగానే పేరు పెట్టి పిలుస్తూ ఆప్యాయంగా సంభోధించే చనువున్న నాయకుడు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్టీఆర్ కి వెన్నంటే ఉండే అతి కొద్ది మంది వ్యక్తుల్లో ఆయన కూడా ఒకరు. తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర తెలుగు విద్యార్థి కన్వీనర్ గా ఖమ్మం జిల్లా తెలుగు యువత ప్రెసిడెంట్ గా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శిగా పని చేశారు. ఎన్టీఆర్ గండిపేటలో శిబిరం నడిపిన సమయంలో వ్యక్తిగత ఆంతరంగికుడిగా కూడా విధులు నిర్వర్తించారు. అలాగే ఆ తర్వాత చంద్రబాబు నాయుడికి కూడా వ్యక్తిగత కార్యదర్శిగా పని చేశారాయన. ఆ నేత మరెవరో కాదు.డాక్టర్ పులిపాటి ప్రసాద్. మహానేతల వద్ద కీలక పదవుల్లో ఒదిగి పని చేసి కూడా నేడు పదవులకు దూరంగా ఉంటూ గులాబీ పార్టీలో కొనసాగారు. నిన్న మొన్నటి వరకు ఎంతో వినమ్రంగా పార్టీలో పని చేసిన ఆయన తనకు రాజకీయ గురువైన ఎన్టీఆర్ ను గౌరవించని పార్టీలో మనుగడ సాగించడం కష్టమని నిర్ణయించుకున్నారు. దైవ సమానుడిలా పూజించిన ఎన్టీఆర్ ను అవమానించిన గులాబీ పార్టీని వీడటమే సరైన విధానమని తలచారు.టీఆర్ఎస్ పార్టీ నుంచి వైదొలిగేందుకు సిద్ధపడిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిర్ణయానికి మద్దతు పలుకుతూ ఆయన మిత్ర బృందంలో మరో 3 వందల మంది గులాబీ పార్టీని వీడారు. రాజకీయ గురువుగా భావించి అభిమానించే మహానేత నందమూరిని కించపరిచే పార్టీలో ఇక ఇమడలేనని నిర్ణయించుకున్న పులిపాటి నిర్ణయానికి వెన్నుదన్నుగా నిలుస్తూ కుల మత వర్గ వర్ణాలకు అతీతంగా 3 వందల మంది ఆయన వెంట టీఆర్ఎస్ పార్టీని వీడారు.డాక్టర్ పులిపాటి ప్రసాద్ తో పాటు వంటికొమ్ము శ్రీనివాసరెడ్డి మండదపు వెంకటేశ్వరరావు కంచర్ల దయాకర్ పీరునాయక్ సింగ్ శ్రీనివాసరావు మాసెట్టి వరప్రసాద్ రావు కాయల రాఘవయ్య గౌడ్ ఎండీ.ఖయూమ్ తొట్టి ఉపేందరమ్మ బండారి నాగేశ్వరరావు కుమ్మరి వెంకటేశ్వర్లు జమలాపురం రామకృష్ణ వల్లూరి తిరుపతిరావు పీరునాయక్ సింగ్ శ్రీనివాసరావు మాసెట్టి వరప్రసాద్ రావు కాయల రాఘవయ్య గౌడ్ ఎండీ.ఖయూమ్ తొట్టి ఉపేందరమ్మ బండారి నాగేశ్వరరావు కుమ్మరి వెంకటేశ్వర్లు జమలాపురం రామకృష్ణ గోళ్ళ రాధాకృష్ణ వరదా నర్సింహారావు తదితరులు బీఆర్ఎస్ పార్టీ వీడిన ప్రముఖుల్లో ఉన్నారు. ఈ పరిణామ నేపథ్యంలో జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఈ ప్రభావం ఉండబోతుందన్న ప్రచారం సాగుతోంది.వంచనకు లోనై మనోభావాలు దెబ్బతీసుకొని తాము టీఆర్ఎస్ పార్టీలో కొనసాగలేమని చెబుతున్న పులిపాటి ప్రసాద్ ప్రస్తుతానికి తాము ఎలాంటి రాజకీయ పార్టీని ఆశ్రయించబోమని స్పష్టం చేశారు. స్వతహాగా స్వయం కృషిని నమ్ముకున్న తనకు రాజకీయ పార్టీల అండదండలు అవసరం లేదన్నారు. రానున్న రోజుల్లో ఖమ్మం నగరంతో పాటు జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించే అభివృద్ధి కాముకులకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని డాక్టర్ పులిపాటి ప్రకటించారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సువర్ణ పుష్పార్చనాలు

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):-వెంకటాపురం 135 డివిజన్ కానాజీగూడలో మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారికి సువర్ణ పుష్పార్చన గావించారు. ఆలయ వ్యవస్థాపకులు ఆలయ కార్యవర్గ నిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఉండాలని వారి సహకారంతోనే దాదాపు నాలుగు సంవత్సరాలు నుండి అన్న ప్రసాద వితరణ జరుగుతుందని ఆయన తెలియపరిచారు.ఆలయ వస్తు రూపేనా గాని ధన రూపేనా గాని అందించవచ్చని భక్తులను కోరారు.



# రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి:పదేళ్లు అధికారంలో ఉన్న కార్మికులకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏమి లేదు: బి ఆర్ టి యు ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

**- పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన కార్మిక సంఘాల నాయకులు**

సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) :కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు, కర్షకుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఈ విధానాలను అందరూ ఏకమై వ్యతిరేకించాలని బి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీలు అన్నారు. కార్మిక కర్షక ప్రజాసంఘాల పిలుపుమేరకు శుక్రవారం నిర్వహించిన గ్రామీణ భారత్ బందులో బి ఆర్ టి యు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై తమ నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేందుకు కార్మికులకు 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 18 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని దీన్ని కార్మికులంతా తిప్పి కొట్టాలన్నారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం వాటిని కాలరాసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ఢిల్లీలో రైతుల ఆందోళన విరమణ సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో కూడా అమలు చేయాలని కార్మికులు కోరుతుంటే ఉపాధిహామీకి నిధులు తగ్గించి దాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ను కేటాయించి ప్రతి కూలికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు




ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడా బాబులకు కొమ్ముకాస్తూ రైతు కార్మిక కర్షకులను వంచన చేస్తుందని అందరూ ఏకమై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, కార్మిక సంఘాల నాయకుడు శివరాం, %జుఎ% హమాలీ, రైస్ మిల్లు హమాలీ, బజారు ముఠా హమాలీ, సివిల్ సప్లై హమాలీ, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ, ఆశా, బట్టల షాప్ గుమ్మస్తాలు, మిల్లు డ్రైవర్స్, ఆటో కార్మికులు బాలరాజు, శ్యామ్, జానయ్య, సైదులు, లింగయ్య, దుర్గయ్య మచ్చు రవి, లావురి. శ్రీను, సైదులు, వెంకన్న, వలదాసు. మధుసూదన్, సోమయ్య, వేంకటాద్రి, ఏసు, కొండూరి. వెంకన్న, కందుల. వెంకన్న, మంజుల, సైదులుతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో మోడల్ గురుకులం నిర్మించాలి

**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

ఆర్మూర్ ఫిబ్రవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ లో మొట్ట మొదటి సారిగా మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు అధ్వానంగా ఉన్నాయి ఆని హాస్టల్ లో ఒకే గదిలో30నుండి 40మంది వరకు ఉంటున్నారు అని ముఖ్యమంత్రి కొడంగల్ లో మోడల్ హాస్టల్ నిర్మాణాలు చేస్తున్నట్లు ఆర్మూర్ లో కూడా చేయాలని 100పడకల ఆసుపత్రి పేరుకు మాత్రమే ఉంది డాక్టర్లు,నర్సులు వైద్య పరికరాలు లేక ఇబ్బందులు చెందుతున్నారు అని వైద్య శాఖ మంత్రి కి పలుమార్లు తెలియజేసిన ఇప్పటి వరకు అక్కడ పరిస్థితులు అలాగే ఉన్నాయి అలాగే పరిశ్రమలు లేక యువత మత్తు పదార్థాల కు బానిస అవుతున్నారు ఆర్మూర్ నియోజకవర్గం లో లక్కంపల్లి సేజ్ లో పరిశ్రమ ల ఏర్పాటు చేయాలని లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చిక్లి, గుంజ్లి, కంఠం గ్రామాల లిఫ్ట్ పనులు ప్రరాబం చేసి రైతులకు నీరు అందించాలని కోరారు,కొత్తగా



ఎన్నికైన ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించడం లేదు ప్రభుత్వానికి ఇది మంచిది కాదు అని అన్నారు



# 108 వావానాల అకస్మాత్తుగా తనిఖీ

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండల కేంద్రంలో గల 108 అంబులెన్స్ ను శుక్రవారం అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు, ఈ ఎమ్ ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దిన్, జిల్లా ఈఎంఈ శివరామ్ వాహనాన్ని తనిఖీ నిర్వహించి పలు సూచనలు చేశారు, వాహనంలో వైద్య పరికరాలు పలు రికార్డు లను పరిశీలించి అత్యవసర సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి వీరమని పైలట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# సెంట్రింగ్ బాక్స్ లను చోరీ చేసిన దుండగుల అరెస్ట్

**15 రోజుల వ్యవధిలో 7 చోట్ల చోరీ**
**చోరీకి పాల్పడిన వారిలో ముగ్గురు మైనర్లు**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :గత 15 రోజులుగా పలు చోట్ల సెంట్రింగ్ బాక్సుల చోరీకి పాల్పడిన దుండగులను శుక్రవారం చిట్యాల పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ డి.ఎస్.పి కే.శివరాం రెడ్డి, నార్కట్ పల్లి సిఐ నాగరాజు తో కలిసి మాట్లాడుతూ చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నూతనంగా ఇంటిని నిర్మిస్తున్న చింతపల్లి నర్సింహా తన ఇంటి వద్ద స్లాబ్ వేయడం కోసం ఉంచిన 150 సెంట్రింగ్ బాక్సు లను ఈనెల 15 గురువారం తెల్లవారుజామున కొందరు అగంతకులు అశోక్ లేలాండ్ వాహనంలో సెంట్రింగ్ మెటీరియల్ను తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న ఇంటి యజమాని నర్సింహా చూసి కేకలు వేయడంతో అగంతకులు సెంట్రింగ్ బాక్సులతో వాహనంలో పారిపోయారు. దీంతో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన వ్యక్తి మెట్టు కృష్ణయ్య తనకు సంబంధించిన 150 సెంట్రింగ్ బాక్సులు చోరీకి గురయ్యాయని తెలుపుతూ స్థానిక చిట్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో శుక్రవారం తెల్లవారుజామున చిట్యాల ఎస్ఐ సైదా బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారి 65 పైన చెక్పోస్ట్ విధులు నిర్వర్తిస్తుండగా నార్కట్ పల్లి నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం లో అక్కడికి వచ్చిన దుండగులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం వారిని విచారించగా గత 15 రోజుల నుండి వివిధ ప్రాంతాలలో సెంట్రింగ్ బాక్సులకు సంబంధించిన పలు చోరీలకు పాల్పడినట్లు తెలియజేశారు. అందులో జనవరి 26న మోత్కూరు మండలంలోని దత్తప్ప గూడెం లో 150 సెంట్రింగ్ బాక్సులు, జనవరి 29న మోత్కూరు మండలంలోని



అనాజిపురం గ్రామ శివారులో 17 పెద్ద సెంట్రింగ్ బాక్సులు, జనవరి 31న మోత్కూరు పట్టణ కేంద్రంలో 220 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 9న చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో 150 సెంట్రింగ్ బాక్సులు, ఫిబ్రవరి 11న రామన్నపేట లోని 180 సెంట్రింగ్ బాక్సులను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. మొత్తం ఈ చోరిలో తొమ్మిది మంది గ్రూపుగా ఏర్పడి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ తొమ్మిది మందిలో ముగ్గురు మైనర్లు ఉండడం విశేషం. వీరి వద్దనుండి రెండు లక్షల విలువగల 120 సెంట్రింగ్ బాక్సులు, నాలుగు లక్షల నగదు, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి దుండగులను పట్టుబడి చేసిన ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ బి.సత్యనారాయణ, ఎస్.కె అహ్మద్, కానిస్టేబుల్స్ కే నాగరాజు, ఎండి కలీం, ఎస్ సాయికుమార్, ఏ లింగయ్య, ఆర్ చిన్న బాబు, వరలక్ష్మి, హోంగార్డు సందీప్, శ్రీనులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు..

# రైతాంగ,కార్మికుల హక్కుల రక్షణకై ఐక్య పోరాటాలు నిర్వహిద్దాం.

**మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపే దాకా కొట్లాడుదాం.**
**- కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా ఈ రోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలపడం జరిగింది. నిరసన చేస్తున్న నాయకులను అరెస్ట్ చేసి టౌన్ స్టేషన్ కి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారం ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రైతాంగానికి,కార్మిక వర్గానికి ఇచ్చినటువంటి ఒక్క హామిని అమలు చేయలేదన్నారు. వాటిని అమలు చేయకపోగా మొత్తం దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు అన్నిటిని ఆదాని, అంబానీలకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాడని, రైతాంగాన్ని నిండా ముంచాడని ఆరోపించారు. రైతాంగానికి మద్దతు గ్యారెంటీ చట్టం చేస్తానని హామీ ఇచ్చి మొండిచేయి చూపాడు అన్నారు. స్వామినాథం సిఫార్సులు అమలు చేస్తానని అమలు చేయలేదని, రైతాంగం పై 40 వేల కేసులు ఎత్తివేస్తానని హామీ ఇచ్చిన మోడీ, ఇవాళ ఇచ్చిన హామీలను మర్చిపోయి పంజాబ్,హర్యాన రైతులు ఇవాళ ఢిల్లీ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున హామీలు అమలు చేయమని పోరాడుతుంటే వాళ్లపై టీయార్ గ్యాస్ ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. నిరుద్యోగం దేశంలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో మతతత్వ విధానాన్ని పెంచి పోషించిదం తప్ప, మోడీ దేశ ప్రజలకు చేసింది



శూన్యమని అన్నారు.మోడీ సర్కార్ ఇప్పటికైనా స్వామినాథన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటు ధర చట్టాన్ని అమలు చేయాలని, 50% కలిపి మద్దతుగా గ్యారంటీ చట్టం చేయాలన్నారు. పేద, మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్లకు పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాలను మంత్రివర్గంలో తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్తు సవరణ బిల్లు 2022 ఉపసంహరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు మరియు రైతాంగానికి పెన్షన్ 10,000 చెల్లించాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో 200రోజుల పనిదినాలకు పెంచి 800రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ కోటయ్య,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సురం రేణుక,కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వాజీద్,విజయ్,పద్మ,రమణ,లక్ష్మి, జెబా, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భోగ్ బండార్ పోస్టర్ ను ఆవిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం: ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల వేడుక భోగ్ బండార్ కు సంబంధించిన పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. క్యాంప్ ఆఫీస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న వేడుకలు నిర్వహించనుండడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హాజరై సంబరాలను ప్రారంభిస్తారని తెలిపారు. అంతా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు



పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: ఈరోజు గోదావరిఖనిలో తెలంగాణ మల్టిపుల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పూసాల తిరుపతి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు కాంట్రాక్టు కార్మికులకు రూ ,26 వేలు ఇల్లించాలని 2021 లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని దేశంలో నల్ల చట్టాలను అమలు చేస్తుందని దేశంలోని వ్యవసాయ రంగానికి వ్యవసాయ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నదని



ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కార్మికులు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు జున్నుతుల సమ్మిరెడ్డి సలీం మహిళా నాయకురాలు పోరండ్ల శారద కార్మికులు టి శ్రీనివాస్ సూరిబాబు విజయ రత్నాకర్ తమ్మయ్య లక్ష్మీ రాజేశ్వరి స్వరూప వెంకటేష్ చంద్రయ్య సమ్మయ్య శ్రీనివాస్ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేద వ్యక్తి వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ సభ్యులు

మల్కాజిగిరి 16 ఫిబ్రవరి : మల్కాజిగిరి నియోజకవర్గం,ఈస్ట్ ఇంద్రా నెహ్రూ నగర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న 60 సంవత్సరాల వ్యక్తి వినోద్ కుమార్ కి గతంలో కాలు ఇన్ఫెక్షన్ అయి రెండు వేళ్ళు తీసివేసారని తెలిపారు. ప్రస్తుతం కాలు ఇన్ఫెక్షన్ విషమించడంతో తన ఆర్థిక పరిస్థితి బాగోలేక వైద్య ఖర్చులకు తాళలేక మల్కాజిగిరి లోని ప్రభుత్వ దావఖానాలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని వినోద్ కుమార్ భార్య మానవసేవే మాధవ సేవ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు కి తెలియజేయడంతో, కుమ్మరి రాజు సదరు విషయాన్ని గ్రూప్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లడంతో,గ్రూప్ సభ్యుల సహకారంతో శుక్రవారం వినోద్ కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం 10000 వేల రూపాయల చెక్కుని సహాయంగా అందజేశారు.వినోద్ కుమార్ వైద్యానికి సహాయం చేసిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు వినోద్ కుమార్ భార్యతో పాటు స్థానికులు కృతజ్ఞతలు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,మహమ్మద్ రషీద్, ఉదారి సత్యనారాయణ యాదవ్, చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి డిపాజిట్ గల్లంతు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం. టి :రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి డిపాజిట్ గల్లంత కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత కిషన్ తో పాజి విమర్శించారు. కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షలతో కలిసి ధర్నా నిర్వహించారు. రైతులకు ఏమి సాయం చేయను పార్టీ కేంద్రంలో డిపాజిట్ గల్లంతవుతుందని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.



# సంగారెడ్డి జిల్లా నూతన తాసిల్దారుగా దేవదాస్ బాధ్యతలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :సంగారెడ్డి నూతన తాసిల్దారుగా ఎం దేవదాస్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తాసిల్దార్ దేవదాసును ఉప తాసిల్దార్ విజయలక్ష్మి ఆర్ఐ ప్రమోద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ ఫర్ నురకు బదిలీపై వెళ్లారు ఆయన స్థానంలో దేవదాస్ ను నియమిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. దేవదాసు మాట్లాడుతూ నాకు సంగారెడ్డి తాసిల్దారుగా ఇచ్చినందుకు నా వృత్తికి న్యాయం చేస్తూ ఆఫీస్ వర్కర్లందరూ సంయపడి కృషి తో అందరము కలిసికట్టుగా పనిచేస్తే ముందుకు వెళతామని ఆయన కొనియాడారు.



# హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

**నాలుగు లేబర్ కొడ్ లను రద్దు చేయాలి**

సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి 16 ( వాస్తవ తెలంగాణ న్యూస్) :రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బందు, సమ్మెలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం ధర్మభిక్షం భవన్ వద్ద అఖిల భారత రైతు సంఘం, ఎఐఎస్ ఎఫ్, ఎఐటియుసి, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు , ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటవలసిన అవసరం వుందని అన్నారు. హిట్ అండ్ రన్ చట్టం తీసుకుని రావడం వలన వాహన ప్రనాదాలలో డ్రైవర్ కు పదిలక్షల రూపాయల జరిమానా తో పాటు ఏడు సంవత్సరాల కారాగార శిక్షను అమలుచేసే చట్టాలను తక్షణమే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు గుట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు పసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు



చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకాన్ని విస్తరించి రోజుకు 800/- కూలి అందించాలని,పని రోజులను 200 రోజులకు పెంచాలని అన్నారు. స్వామి నాథన్ కమిటీ సిఫారసు లు అమలు చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ను విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 2013 భూ సేకరణ చట్టం పటిష్ఠంగా అమలు చేయాలని, అందరికి గ్రహ వసతి కల్పించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకురాలు అనంతుల మల్లీశ్వరి, హెచ్ పిసి ఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్లు మరియు వర్కర్లు , ఎఐకెఎస్, ఎఐవైఎఫ్, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

# అపార్ట్ మెంట్ మెయింటెనెన్స్ కు బలమైన చట్టం తీసుకురావాలి ఉప్పల గోపాలరావు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : అపార్ట్ మెంట్ సముదాయాల మెయింటనెన్స్ కి ఒక బలమైన చట్టం తీసుకురావాలని కోరుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎంకు ఆయన ఓ లేఖను ఫాక్స్ ద్వారా పంపారు. పట్టణీకరణ నేపథ్యంలో నగరాలలో, పట్టణాలలో అపార్ట్ మెంట్ సముదాయాలలో, విల్లాలలో నివసించే వారు రోజు రోజుకీ పెరుగుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో నివసించేవారు రోజురోజుకు పెరుగుతున్నారని, అపార్ట్ మెంట్ లలో ఎక్కువ నివాసం ఉంటున్నారని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. నివాసితుల సమిష్టి



సౌకర్యాల కోసం ఒక సొసైటీ ఏర్పాటు తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని, ఆ సొసైటీ పటిష్టమైన చట్టపరిధిలో ఉండాలని సూచించారు. అపార్ట్ మెంట్ యాక్ట్ ప్రకారం కో ఆపరేటివ్ సొసైటీ లో నివాసితుల మెయింటనెన్స్ సంఘాలు కో ఆపరేటివ్ సొసైటీ యాక్ట్ క్రింద తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని అపార్ట్ మెంట్ యాక్ట్ చెబుతున్నదని వినతి పత్రంలో వివరించారు. మెయింటనెన్స్ చెల్లించే ప్రతి వారికి ఆ సొసైటీ జవాబుదారీగా ఉండాలని, ప్రస్తుత అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాల విధానం అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని పేర్కొన్నారు. అపార్ట్ మెంట్ లో నివసిస్తూ మెయింటనెన్స్ చెల్లించే వారికి సరి అయిన సమాధానం చెప్పే వాతావరణం కనిపించడం లేదన్నారు. అపార్ట్ మెంట్ సొసైటీలు నేడు సమాజ సేవకుల చేతుల్లో కాకుండా,.కొంతమంది పెత్తందార్ల చేతిలో బందీ అయినదని వినతి పత్రంలో వివరించారు. మెయింటనెన్స్ చెల్లించేవారు మౌనంగా బాధపడుతూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తొమ్మిది నుండి పది కోట్ల రూపాయల పైనే లావాదేవీలు జరుగుతున్నా అపార్ట్మెంట్ మెయింటనెన్స్ సంఘాల కు చట్టబద్ధత లేదని, చట్టబద్ధత లేని విషయం అడిగేవారు లేరు. అడిగినా చెప్పేవారు లేరన్నారు. యావరేజ్ రోజు వారి ఖర్చు రెండు లక్షల కి మించి వున్నా కూడా మెయింటనెన్స్ చెల్లించే వారికి ఆ ఖర్చుల వివరాలు తెలియవని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.రోజు వారి క్యాష్ బుక్ బ్యాలెన్స్ ఎంతో,.ఓపెనింగ్ బ్యాలెన్స్ ఎంతో ,క్లోజింగ్ బ్యాలెన్స్ ఎంతో, రోజువారీ జమా ఖర్చులెంతో మెయింటనెన్స్ చెల్లించే వారికి తెలియదు. అడిగినా చెప్పరని లేఖలో పొందుపరిచారు. క్యాష్ బుక్ మెయింటైన్ చేయడం ప్రతి సొసైటీ కి చట్టపరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్యాష్ బుక్ అనేది మెయింటనెన్స్ చెల్లించే వారి పబ్లిక్ డాక్యుమెంట్ అని పేర్కొన్నారు..సంవత్సరానికి ఒకసారి జనరల్ బాడీ సమావేశంలో గుండుగుత్తా స్టేట్మెంట్ ఇస్తారు. 365 రోజుల్లో ఖర్చుపెట్టిన కోట్లాది రూపాయలు సద్వినియోగ ఖర్చులేమిటి, దుర్వినియోగ ఖర్చు లేమిటి అనేది జనరల్ బాడీ మీటింగ్ లో తెలుసుకోవడం,అడగడం మెయింటనెన్స్ చెల్లించే వారికి సాధ్యమేనా? అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాలు, మెయింటనెన్స్ చెల్లించే వారి ప్రయోజనాల కన్నా సొసైటీ పెత్తందారుల ప్రయోజనాలకే అడ్డాగా మారిందని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాలలో జరుగుతున్న అవకతవకలను అరికట్టి మెయింటనెన్స్ చెల్లించే వారి ప్రయోజనాలను కాపాడే పటిష్టమైన అపార్ట్మెంట్ మెయింటెనెన్స్ యాక్ట్ తీసుకురావలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఆ యాక్ట్ లో కో- ఆపరేటివ్ అధికారులే కాకుండా సంఘాల అవకతవకలను అరికట్టే అధికారం జిల్లా కలెక్టర్ కు, పోలీస్ శాఖ వారికి మెయింటనెన్స్ చెల్లించే వారి ఫిర్యాదులపై విచారించి తగు చర్యలు తీసుకునేటట్లు చట్టంలో పొందుపరచవలసినదిగా ముఖ్యమంత్రి కీ రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గోపన్నల అక్రమ అరెస్ట్ లను ఖండించండి.

**అరెస్ట్ చేసిన అందరినీ వెంటనే కోర్టు లో ప్రవేశ పెట్టాలి.**
**- కొత్తపల్లి రేణుక పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి**

సూర్యాపేట టౌన్,ఫిబ్రవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ఈ నెల 14 న బయ్యారం ప్రాంతం లో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమొక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్,వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోపన్నలతో పాటు మరో ఇద్దరిని పోలీసులు కస్టడి లోకి తీసుకోన్నట్లుగా పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక ఆరోపించారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతు అరెస్ట్ చేసిన వారి ప్రాణాలకు ఎలాంటి హాని తలపెట్టకుండా, వెంటనే వారందర్నీ కోర్టులో హాజరు పర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే వారిపై కేసులు పెట్టి, జైల్లో నిర్బందించడం దుర్మార్గం




అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వాజీద్,పద్మ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంధు సమ్మె సందర్భంగా గోదావరిఖని లోనీ లేబర్ కోర్టు పైలాన్ చౌరస్తా వద్ద ఐ ఎఫ్ టీ యు రాస్తారోకో



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: కార్మిక రైతు సంఘాల పిలుపుమేరకు ఈరోజు దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద పైలాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.అనంతరం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ రోజు పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేసిన కార్మిక రైతు గ్రామీణ ప్రజలకు విప్లవ జై జైలు తెలియజేశారు ఇప్పటికై నా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిచి చూడాలని రైతు వ్యతిరేక చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని, రైతులకు మద్దతు ధర కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని కనీస పెన్షన్ 10.000/- రూ.లు పెంచాలని ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి. ఈ స్కీమును పట్టణాలకు వర్తింపచేయాలని పని దినాలు పెంచి రోజు కూలి 600/- ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం ప్రైవేట్ పరం చేయడం ఆపాలని, 2021 లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.లిఈ రాస్తారోకో కార్యక్రమంలో %×ఖీఖ% జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, నాయకులు ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఐ సాంబయ్య, ఈ చంద్రయ్య,లడ్డు, పయ్యావుల శ్రీకాంత్,సోన్నాయిల శివకుమార్, రూపేష్, మర్రి శ్రావణ్, కాసిపేట ధర్మేందర్, బైరీ రాకేష్, ఆకుల రమేష్, జనగాం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# వేదాంత భజన మందిరంలో ఘనంగా రథ సప్తమి వేడుకలు

సూర్యాపేట టౌన్, శుక్రవారం 16( వాస్తవ తెలంగాణ న్యూస్ ) :సూర్యాపేట పట్టణంలోని బొడ్రాయి బజార్ నందు గల వేదాంత భజన మందిరం నందు రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూర్యభగవానుడు తన అశ్వాలతో రథాన్ని ఉత్తరం వైపు పయనించే రోజుని దేశవ్యాప్తంగా రథసప్తమి గా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. దేవాలయంలో అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు సూర్య భగవానునికి పూజలు నిర్వహించారు. ఆదిత్య హృదయం పారాయణం, అష్టోత్తర శత నామార్చన నిర్వహించారు. అనంతరం సూర్య భగవానుడు అశ్వాలపై ఊరేగే విధంగా సూర్యప్రభ వాహనం అలంకరణ చేశారు. గుడి ఆవరణలో సూర్య భగవానునికి మహా నైవేద్యం సమర్పించి అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. వ అనంతరం ప్రత్యేకంగా పూలతో అలంకరించిన సూర్యప్రభ వాహనంలో సూర్య భగవానుని పట్టణంలోని వీధుల గుండా



కోలాటాలు, భజనలతో ఊరేగింపు నిర్వహించి భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర రావు, కార్యదర్శి నకిరకంటి నాగరాజు, కోశాధికారి

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028